# మక్కల కొనుగోళ్లలో.. జాప్యం సరైంది కాదు..



- అధికారులపై కలెక్టర్ ఆగ్రహం..
- 10 రోజులుగా పడుతున్న కష్టాలను కలెక్టర్‌కు మొర పెట్టుకున్న రైతులు

16లో




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 16, మే 2026 | 16 పేజీలు


## కార్పొరేషన్ అధికారులపై ఒత్తిడులా..?




# చికెన్ వ్యర్థాల మాఫియా

- అభయ హస్తం ఎవరిది....?
- అధికార పార్టీ నాయకుడి పేరుతో అక్రమాలు...!
- రాత్రివేళల్లో రహస్య రవాణా..
- నిస్సహాయ స్థితిలో కార్పొరేషన్ అధికారులు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న చికెన్ వ్యర్థాల అక్రమ దందా వెనక ఉన్న అసలు వ్యవస్థ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సాధారణంగా పౌల్ట్రీ వ్యర్థాల సేకరణ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవహారం, ఇప్పుడు మాఫియా స్థాయిలో విస్తరించి ఆరు జిల్లాలు (కరీంనగర్, రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి, మంచిర్యాల,జగిత్యాల, సిద్దిపేట) వరకూ ప్రభావం చూపుతోందనే చర్చ రాజకీయ, వ్యాపార వర్గాల్లో జోరుగా సాగుతోంది. 2లో

2లో

బొగ్గు గని కార్మికుల

# ఎదురు చూపులు

మరో రెండు నెలల్లో ముగియనున్న 11వ వేజ్‌బోర్డు కాలపరిమితి

జేబీసీసీఐ 12 కమిటీ ఏర్పాటుపై కొనసాగుతున్న అనిశ్చితి

కోల్ ఇండియా యాజమాన్యం వైఖరిపై కార్మిక సంఘాల ఆగ్రహం

గోదావరిఖని,ప్రభాతవార్త: దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక ఆధారంగా నిలుస్తున్న బొగ్గు పరిశ్రమలో ప్రస్తుతం 12వ వేతన సవరణ అంశం తీవ్ర చర్చకు దారితీస్తోంది. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది బొగ్గు గని కార్మికులు కొత్త వేతన ఒప్పందం కోసం ఆశగా ఎదురుచూస్తుండగా, ఇప్పటివరకు జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు విషయంలో ఎలాంటి స్పష్టత లేకపోవడం కార్మిక వర్గాల్లో ఆందోళన పెంచుతోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన ఒప్పందం ఈ ఏడాది జూన్ 30తో ముగియనుంది. జూలై 1, 2026 నుంచి కొత్త వేతన ఒప్పందం అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, వేతన చర్చలకు అత్యంత కీలకమైన జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు దిశగా ఇప్పటివరకు చర్యలు ప్రారంభం కాకపోవడం కార్మిక సంఘాలను ఆగ్రహానికి గురిచేస్తోంది.

# అక్రమ రవాణాను ఉపేక్షించం

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి..

పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా..

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..

దుబ్బపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా

సుల్తానాబాద్, ప్రభాతవార్త: బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి లోని దుబ్బపల్లి సరిహద్దు చెక్‌పోస్టును ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.



2లో

# బొగ్గు గని కార్మికుల ఎదురుచూపులు

**మరో రెండు నెలల్లో ముగియనున్న 11వ వేజ్‌బోర్డు కాలపరిమితి**

**జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటుపై కొనసాగుతున్న అనిశ్చితి**

**కోల్ ఇండియా యాజమాన్యం వైఖరిపై దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆగ్రహం**

**గోదావరిఖని,ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థకు కీలక ఆధారంగా నిలుస్తున్న బొగ్గు పరిశ్రమలో ప్రస్తుతం 12వ వేతన సవరణ అంశం తీవ్ర చర్చకు దారితీస్తోంది. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న లక్షలాది మంది బొగ్గు గని కార్మికులు కొత్త వేతన ఒప్పందం కోసం ఆశగా ఎదురుచూస్తుండగా, ఇప్పటివరకు జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు విషయంలో ఎలాంటి స్పష్టత లేకపోవడం కార్మిక వర్గాల్లో ఆందోళన పెంచుతోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన ఒప్పందం ఈ ఏడాది జూన్ 30తో ముగియనుంది. జూలై 1, 2026 నుంచి కొత్త వేతన ఒప్పందం అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, వేతన చర్చలకు అత్యంత కీలకమైన జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు దిశగా ఇప్పటివరకు చర్యలు ప్రారంభం కాకపోవడం కార్మిక సంఘాలను ఆగ్రహానికి గురిచేస్తోంది. సాధారణంగా వేతన ఒప్పంద గడువు ముగియడానికి చాలా నెలల ముందుగానే కమిటీ ఏర్పాటు చేసి, కార్మిక సంఘాలతో చర్చలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. ఇటీవల జరిగిన జేబీసీసీఐ సమావేశంలో కూడా 12వ వేతన సవరణ అంశాన్ని కోల్ ఇండియా యాజమాన్యం ప్రస్తావించకపోవడం కార్మిక నాయకుల్లో మరింత అసంతృప్తిని పెంచింది. కార్మికుల వేతనాలు, కరవు భత్యం, అలవెన్సులు, వైద్య సదుపాయాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, భద్రతా ప్రమాణాలు వంటి కీలక అంశాలపై ఇప్పటినుంచే చర్చలు ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి.దేశవ్యాప్తంగా బీఎంఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ వంటి ప్రధాన కార్మిక సంఘాలు ఇప్పటికే కోల్ ఇండియా యాజమాన్య వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ధరలు, జీవన వ్యయం, విద్యా మరియు వైద్య ఖర్చుల నేపథ్యంలో కొత్త వేతన సవరణ కార్మికులకు అత్యంత అవసరమని సంఘాల నాయకులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో ప్రస్తుతం అమల్లో ఉన్న వేతనాలు కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సింగరేణి, కోల్ ఇండియా సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులే దేశ పారిశ్రామిక రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నారని కార్మిక సంఘాలు గుర్తుచేస్తున్నాయి. విద్యుత్ ఉత్పత్తి నుంచి ఉక్కు పరిశ్రమల వరకు అనేక కీలక రంగాలు బొగ్గు సరఫరాపైనే ఆధారపడి ఉన్నాయని పేర్కొంటున్నాయి. అలాంటి కీలక రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఉత్పత్తి లక్ష్యాలపై మాత్రమే దృష్టి కేంద్రీకరించడం సరికాదని నాయకులు అంటున్నారు.ఇప్పటికే పలు కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గేట్ మీటింగులు, ద్వార సమావేశాలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించే అంశంపై సంఘాలు చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. అవసరమైతే సమ్మెకు కూడా వెనుకాడబోమని కొన్ని సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు. వేతన సవరణ ఆలస్యం అయితే కార్మికుల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.మరోవైపు కోల్ ఇండియా యాజమాన్యం మాత్రం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు ఆలస్యం వెనుక పరిపాలనా కారణాలున్నాయా లేక ఆర్థిక అంశాలపై అంతర్గత చర్చల కారణంగానా అన్నదానిపై స్పష్టత లేదు. అయితే యాజమాన్యం మౌనం కార్మిక సంఘాల్లో అనుమానాలకు తావిస్తోంది.సింగరేణి ప్రాంతాల్లో ప్రస్తుతం కార్మికుల్లో ఒకే చర్చ సాగుతోంది 12వ వేతన ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుంది? కొత్త వేతన సవరణతో ప్రాథమిక వేతనం, కరవు భత్యం, అలవెన్సులు, పదవీ విరమణ ప్రయోజనాల్లో గణనీయమైన మెరుగుదల ఉంటుందని కార్మికులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా యువ కార్మికులతో పాటు పదవీ విరమణకు చేరువలో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వేతన ఒప్పందంపై భారీ ఆశలు పెట్టుకున్నారు.ఉద్యోగుల వేతనాలను క్రమబద్ధీకరించేందుకు 1967లో జాతీయ బొగ్గు వేతన ఒప్పందం అమల్లోకి వచ్చింది. అనంతరం 1973లో సంయుక్త ద్వైపాక్షిక వేతన చర్చల కమిటీ ఏర్పాటు చేశారు. మొదటి వేతన ఒప్పందం 1974లో కుదిరింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 11 వేతన ఒప్పందాలు అమల్లోకి వచ్చాయి. ప్రతి వేతన ఒప్పందం బొగ్గు గని కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదలకు కొంతమేర దోహదపడింది.జేబీసీసీఐ కమిటీలో ఐదు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు ఉంటారు. వేతన కమిటీ ఏర్పాటు కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ నుంచి ఆదేశాలు రావాల్సి ఉంటుంది. గత 11వ వేతన ఒప్పందంలో వేతనాలను 19 శాతం పెంచి కనీస వేతనాన్ని రూ.43,677గా నిర్ణయించారు. అయితే ప్రస్తుతం పెరుగుతున్న ధరలు, మార్కెట్ పరిస్థితులు, జీవన వ్యయం దృష్ట్యా 12వ వేతన సవరణలో మరింత ఎక్కువ వేతన పెరగాలని కార్మికులు ఆశిస్తున్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జేబీసీసీఐ12 కమిటీని వెంటనే ఏర్పాటు చేసి వేతన చర్చలు ప్రారంభించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు లక్షలాది మంది కార్మికులు కొత్త వేతన ఒప్పందంపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు.





# పశువుల అక్రమ రవాణాను ఉపేక్షించం.....

**ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి..**

**పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా..**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**

**దుబ్బపల్లి చెక్‌పోస్టును తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. గురువారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి సరిహద్దు చెక్‌పోస్టును ఆయన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించిన సీపీ, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశువులను తరలించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల సంఖ్య, పశువుల వివరాలు, డ్రైవర్ సమాచారం తదితర అంశాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత పత్రాలు, అనుమతులు సక్రమంగా ఉన్నాయో లేదో పూర్తిగా పరిశీలించాలని సూచించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీ స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, చెక్‌పోస్టు వద్ద ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా వాహనాల తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని తెలిపారు. బక్రీద్ పండుగ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, అనుమానా స్పదంగా కనిపించే వాహనాలు లేదా కార్యకలాపాలపై వెంటనే సమాచా రం అందించాలని కోరారు. అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తనిఖీల్లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సుల్తానాబాద్ సీఐ రంజిత్, ఎస్ఐ చంద్రకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల మాఫియా

**అభయ హస్తం ఎవరిది....?**

**అధికార పార్టీ నాయకుడి పేరుతో అక్రమాలు...!**

**రాత్రివేళల్లో రహస్య రవాణా..**

**నిస్సహాయ స్థితిలో కార్పొరేషన్ అధికారులు**

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న చికెన్ వ్యర్థాల అక్రమ దందా వెనక ఉన్న అసలు వ్యవస్థ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సాధారణంగా పౌల్ట్రీ వ్యర్థాల సేకరణ పేరుతో ప్రారంభమైన ఈ వ్యవహారం, ఇప్పుడు మాఫియా స్థాయిలో విస్తరించి ఆరు జిల్లాలు (కరీంనగర్, రాజన్న సిరిసిల్ల,పెద్దపల్లి, మంచిర్యాల,జగిత్యాల, సిద్దిపేట) వరకూ ప్రభావం చూపుతోందనే చర్చ రాజకీయ, వ్యాపార వర్గాల్లో జోరుగా సాగుతోంది.ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన ఓ కీలక నాయకుడి పేరును వాడుకుంటూ కొందరు వ్యక్తులు ఈ అక్రమ దందాను అడ్డూ అదుపు లేకుండా నడిపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**చీకట్లోనేవ్యర్థాల్ల అక్రమ రవాణా:**

ఈ దందాలో అత్యంత అనుమానాస్పద అంశం వ్యర్థాల రవాణా విధానం. పగటి సమయం కంటే ఎక్కువగా రాత్రివేళల్లోనే ప్రత్యేక వాహనాల ద్వారా ఈ వ్యర్థాలను తరలిస్తున్నట్లు సమాచారం. కొన్ని ప్రాంతాల్లో కనీసం కవర్లు కూడా కప్పకుండా, ఓపెన్ వాహనాల్లో చికెన్ వ్యర్థాలను తరలించడం వల్ల నగరవ్యాప్తంగా తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సేకరించిన వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ పడితే అక్కడ పడేయడం, గ్రామాల శివార్లలో అక్రమంగా నిల్వ చేయడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో, ఈ వ్యర్థాలు అంటువ్యాధులు ప్రబలడానికి కేంద్రంగా మారే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**పైనుంచి ఫోన్ వచ్చింది..!!.:**

స్వచ్ఛ కరీంనగర్ లక్ష్యంగా పనిచేస్తున్న కొందరు నిజాయితీ గల అధికారులపై కూడా రాజకీయ,ఆర్థిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. "పై నుంచి ఫోన్ వచ్చింది..." అంటూ కొందరు ఉన్నతాధికారులను సైతం మౌనం పాటించేలా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నకిలీ బిల్లులతో వ్యవస్థకే టోకరా:**

అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలనుకునే క్షేత్రస్థాయి అధికారులు సైతం చివరకు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన పరిస్థితి ఏర్పడుతోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ అధికారులు నగర పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపడుతున్న సమయంలో, కొందరు దందాదారులు నకిలీ బిల్లులు, తప్పుడు రవాణా వివరాలను చూపిస్తూ అధికార వ్యవస్థనే మోసం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యర్థాల తరలింపు పేరుతో భారీ మొత్తాల్లో అక్రమ లావాదేవీలు జరుగుతున్నప్పటికీ, వాటిపై ఎలాంటి సమగ్ర పర్యవేక్షణ లేకపోవడం గమనార్హం. సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపాన్ని అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆరు జిల్లాలకు విస్తరించిన నెట్‌వర్క్:**

ఈ దందా కేవలం కరీంనగర్‌కే పరిమితం కాలేదు...పక్క జిల్లాల వరకూ నెట్‌వర్క్ విస్తరించిందనే వార్తలు లేకపోలేదు.కొంతమంది రాజకీయ నాయకుల పేర్లు, ఫోటోలు, పరిచయాలను వాడుకుంటూ భయనక వాతావరణం సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి."పైన మా వాళ్లు ఉన్నారు" అనే ఒక్క మాటతో అధికారులు, చిన్న వ్యాపారులను ఒత్తిడికి గురి చేస్తున్నట్టు తెలుస్తోంది.ఒకే గ్రూప్‌కు చెందిన వ్యక్తులు పలు ప్రాంతాల్లో వ్యర్థాల సేకరణ కాంట్రాక్టులను నియంత్రిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి జిల్లాలో స్థానికంగా కొందరిని ఏజెంట్లుగా నియమించి ఈ చీకటి సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నట్లు సమాచారం... భారీ రాజకీయ అండదండలు లేకుండా ఇంత పెద్ద స్థాయిలో దందా సాగడం అసాధ్యమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అక్రమంగా వ్యర్థాలను నిల్వ చేస్తున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి నకిలీ బిల్లుల వ్యవహారాన్ని బయటపెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**అసలు ఆ నాయకుడు ఎవరు..?**

ఈ మొత్తం ఉదంతంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశం..ఒక ప్రముఖ నాయకుడి పేరు ఇష్టారాజ్యంగా దుర్వినియోగం కావడం. "మా వెనుక పెద్ద హస్తం నాయకుడు ఉన్నాడు" అంటూ అధికారులను,చిన్న వ్యాపారులను బెదిరించడం ఇక్కడ నిత్యకృత్యమైనట్లు తెలుస్తోంది.. ఇప్పటికైనా సదరు నాయకుడు స్పందించి,ఈ చికెన్ వ్యర్థాల అక్రమ దందా వ్యవహారంలో తన పేరు వాడుకుంటున్న వారిని నిరోధించి..అక్రమ దందా మాఫియాపై విచారణ జరిపిస్తారో లేదో చూడాలి మరి....






# ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించడమే లక్ష్యం

-పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి

-అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, విశ్వాసం, నమ్మకం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న డీసీపీకి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సిఐ కృష్ణకుమార్, అంతర్గాం ఎస్.ఐ వెంకట స్వామి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, స్టేషన్ రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణ తదితర కీలక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా పరేడ్ నిర్వహించి వారి అప్పియరెన్స్, పనితీరు, విధుల నిర్వహణపై సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న ప్రధాన



సమస్యలు, స్టేషన్ లో నమోదైన వివిధ కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కార స్థితి గురించి అక్కడి అధికారియోను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది అందరితో విడిగా మాట్లాడి వారు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

ఐపీఎస్ పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో కమ్మునూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు భద్రంగా కొనసాగేందుకు, పశువుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువులను తరలిస్తున్న వాహనాల పత్రాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి వాహనానికి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, అనుమానాస్పదంగా సంచరించే వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.



అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే పేరుతో కొందరు వ్యక్తులు లేదా సంఘాలు బృందాలుగా ఏర్పడి చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని, ఎవరూ స్వచ్ఛందంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పి పురుషోత్తం రెడ్డి, , ఎస్. ఐ సబ్బుని రాజు, మరియు సిబ్బంది ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి మైనర్ కార్మికుడి దుర్మరణం

ఇటుక బట్టీలో విషాదం.

యాజమాన్య నిర్లక్ష్యంపై కేసు..

మైనర్లతో వాహనాలు నడిపిస్తే కఠిన చర్యలు : ఎస్సై సందీప్

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండ గ్రామ పరిధిలోని ఎస్ఎస్ఎల్ బ్రిక్స్‌లో శుక్రవారం జరిగిన ప్రమాద ఘటనలో ఒడిశాకు చెందిన మైనర్ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రం బాలంగీర్ జిల్లా బరియాలి గ్రామానికి చెందిన ఛబిలా దర్శా (17) కొంతకాలంగా నమిలికొండలోని ఎస్ఎస్ఎల్ బ్రిక్స్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఫ్లై యాష్‌ను ఇటుకల తయారీ ప్రదేశానికి తరలించేందుకు ఐచర్ ట్రాక్టర్‌ను తీసుకెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పొలాల మధ్య ఉన్న మట్టి మార్గంలో ట్రాక్టర్‌ను వేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఛబిలా దర్శా వాహనం పై నుంచి కిందపడిపోయాడు. అనంతరం ట్రాక్టర్ అతని మీదుగా వెళ్లి కొంత దూరంలో బోల్తా పడింది. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటనపై ఒడిశా రాష్ట్రం బాలంగీర్ జిల్లా బంధనపల్లి గ్రామానికి చెందిన జుగేశ్వర్ మాఝి కొడిమ్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైనర్‌కు డ్రైవింగ్ అనుమతి లేకపోయినా ట్రాక్టర్ నడిపించడంలో ఎస్ఎస్ఎల్ బ్రిక్స్ యజమాని నరుకుల్ల శ్రీనివాస్ నిర్లక్ష్యం వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు అవకాశం కల్పిస్తే తల్లిదండ్రులు, వాహన యజమానులు, సంస్థల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొడిమ్యాల ఎస్సై సందీప్ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్‌ను అక్రమంగా అరెస్ట్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులను అక్రమంగా ఏమి చెప్పకుండా అర్ధరాత్రి తేదీ 15/05/26 శుక్రవారం రోజున స్టేషన్ కు తీసుకువచ్చి సి ఐ రూంలో బంధించటం జరిగింది ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ లను పట్టణ పోలీసులు అర్ధరాత్రి 12:30 ని లకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నివాస స్థలాలు, పెన్షన్, ఆరోగ్య కార్డులు ఐ డికార్డు తదితరులు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం వంటి అంశాలను చేర్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందరికి చేసినట్టుగానే మోసం చేసి మొండి చేయి చూపిందని వారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పునావృత్తం చేస్తుందని గత ప్రభుత్వంకు పట్టినగతే కాంగ్రెస్ కు పడుతుందని వారు శాపనార్థాలు పెట్టారు. ఏద్దేడిసిన ఎవ్వరు రైతేడిసిన రాజ్యం రాణించవనట్లు స్వరాష్ట్రం సాధన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోరాడిన తెలంగాణవాదులను విస్మరిస్తే ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు దుయ్యబట్టారు. అరెస్టులు, నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తే తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధమౌతున్నారని ఉద్యకారులు కూడా సిద్ధామౌచున్నారు ఇకనైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు ప్రక్రియ ప్రారంభించాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా రగిలిస్తామని ఈ సందర్భంగా జవ్వాజి శంకర్ డిమాండ్ చేశారు.

## తండ్రిని హతమార్చిన కుమారుడు..కేసు నమోదు.

**ఇల్లందుకుంట, ప్రభాతవార్త:** భూమి కౌలు విషయంలో కుమారుడి చేతిలో తండ్రి తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల్ ప్రకారం ఇల్లందుకుంట మండలం చిన్నకోమిటిపల్లి గ్రామానికి చెందిన చిట్ల శ్రీధర్, అతని సోదరుడు చిట్ల శ్రీనివాస్ కు మధ్య వ్యవసాయ భూమి కౌలు విషయంలో శుక్రవారం వాగ్వాదం జరుగగా, ఆగ్రహానికి గురైన శ్రీనివాస్ శ్రీధర్ పై రోకలిబండతో దాడి చేయడానికి ప్రయత్నించగా శ్రీధర్ తప్పించుకున్నాడు. ఈ సమయంలో అక్కడే ఉన్న వారి తండ్రి చిట్ల సంపత్ (60) జోక్యం చేసుకొని ఇద్దరు కుమారుల మధ్య గొడవను శాంతింపజేసేందుకు ప్రయత్నించగా పెద్ద కుమారుడు శ్రీనివాస్ ను ఎందుకు గొడవ పడుతున్నావని మందలించగా శ్రీనివాస్ తన తండ్రి సంపత్ పై రోకలిబండతో దాడికి పాల్పడగా సంపత అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గాయపడిన సంపత్ ను వెంటనే కుటుంబ సభ్యులు జమ్మికుంటలోని ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హన్మకొండకు తరలించాలని వైద్యులు తెలుపగా మార్గ మధ్యలో సంపత్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై ఇల్లందుకుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# భారీ గంజాయి పట్టివేత

-12 కిలోల గంజాయి స్వాధీనం - ఐదుగురు అరెస్ట్

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు శుక్రవారం పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి పాత్రికేయుల సమావేశాలలో వివరాలను వెల్లడించారు.ఒడిశా రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు గంజాయి అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో ఎన్టీపీసీ మెటీరియల్ గేట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఒక కారును తనిఖీ చేయగా, డిక్కీలో స్టెప్నీ మ్యాట్ క్రింద దాచిపెట్టిన 12 కిలోల గంజాయి లభ్యమైంది. నిందితులను విచారించగా ఒడిశాలోని చిత్రకొండ ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు అంగీకరించారు.అరెస్టైన వారిలో రాజేష్ కుమార్ నాయక్, బషీర్, చైతన్య మాడి, గౌతమ్ రాయ్, సిద్ధార్థ రంజన్ దాస్ ఉన్నారు. వీరంతా ఒడిశా రాష్ట్రంలోని మల్కాంగిరి జిల్లాకు చెందినవారిగా పోలీసులు తెలిపారు.పోలీసులు 12 కిలోల గంజాయి, ఒక కారు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు ఆరు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.నిందితులపై మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.గంజాయి అక్రమ రవాణాను అడ్డుకొని నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తు టిప్పర్ కు 20,000 జరిమానా

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఆశీ రెడ్డి పల్లె తిమ్మాపూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా గత ఆదివారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న కూతురు మహేందర్ రెడ్డి కి చెందిన టిప్పర్ ను చందుర్తి ఎస్ఐ రమేష్ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.తదుపరి చర్యల నిమిత్తం చందుర్తి రెవెన్యూ అధికారులకు పంపగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఏపి 39టిటి4569 కూతురు మహేందర్ రెడ్డి మట్టి టిప్పర్‌కు శుక్రవారం 20,000 జరిమానా విధించినట్లు చందుర్తి తాసిహిల్దార్ లగిశెట్టి భూపతి తెలిపారు, మొదటిసారి 20,000 జరిమానా వినించినట్లు రెండవసారి పట్టుపడితే 50,000 ఆ తర్వాత చర్యల నిమిత్తం మైనింగ్ కు పంపడం జరుగుతుందన్నారు, సెలవు దినాలలో అక్రమ మట్టి రవాణా చేస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ భూపతి హెచ్చరించారు.

## మద్యం మత్తులో తల్లిపై దాడి

అడ్డు వచ్చిన తండ్రిని హతమార్చిన కొడుకు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాత వార్త:**నగరంలోని కాశ్మీర్ గడ్డ ప్రాంతంలో ఉంటున్న ఒక కుటుంబ౦ లో మద్యం మహమ్మారి ఓ నిండు ప్రాణాన్ని బలికొంది. స్థానికంగా ఉంటున్న మల్లేష్ కుటుంబం జీవనోపాధి కోసం వచ్చి కూలి పనులు చేసుకుంటూ స్థిరపడ్డారు. మద్యానికి బానిసైన మల్లేష్ కుమారుడు నరసయ్య శుక్రవారం మద్యం మత్తులో ఇంటికి వచ్చి తల్లితో గొడవపడి దాడి చేశాడు. కళ్ళముందే ఘటన జరగడంతో నరసయ్య తండ్రి మల్లేష్ అడ్డుకునే ప్రయత్నం చేయగా గొడ్డలితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. మల్లేష్ మరో కుమారుడు రమేష్ పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నరసయ్యను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మృతుని కుటుంబ సభ్యులు బంధువులు ఇంకా ఫిర్యాదు చేయలేదని ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి తెలిపారు.

# కోరుట్ల వార్త

## ఓ కౌన్సిలర్ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది

**నిర్మాణం ఆపొద్దంటే ఇరవై లక్షలు ఇవ్వాలని డిమాండ్**

**స్థానిక బాధితుడు జాప లచ్చన్న ఆవేదన**

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారగా, ఓ మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ వ్యవహార శైలి ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోందని బాధితుడు జాప లచ్చన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన వార్డులో మాత్రమే కాకుండా పక్క వార్డుల్లో జరుగుతున్న నిర్మాణాలపై కూడా అనవసర జోక్యం చేసుకుంటూ, రూ. 20 లక్ష డిమాండ్ చేస్తూ, ఇవ్వని యెడల కేసులు వేయించి అధికారులతో కూల్చివేతలు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. 32వ వార్డులో జరుగుతున్న నిర్మాణ విషయంలో సంబంధిత కౌన్సిలర్ను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని, ఆయన తిరస్కరించడంతో ఒక అనామక వ్యక్తితో ఫిర్యాదు చేయించి అధికారుల ద్వారా కూల్చివేత చర్యలు చేపట్టించారని ఆరోపించారు. వ్యక్తిగత ద్వేషాలను రాజకీయ అధికారంతో తీర్చుకోవడం దురదృష్టకరమని, ప్రజల కోసం పని చేయాల్సిన నాయకులు భయపెట్టే రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఈ ఆగడాలు అగట్లేదని, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి మార్పు కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన నాయకులు, ప్రజల ఇళ్లపై కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణమనిషి, అధికారాన్ని అడ్డంపెట్టుకుని బెదిరింపులు, కేసులు, కూల్చివేతలు చేయించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే" అని లచ్చన్న తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కోరుట్ల పట్టణంలో జరుగుతున్న ఈ పరిణామాలు ప్రజల్లో అసహనం పెంచుతున్నాయని, రాజకీయ కక్షలతో సామాన్యులను వేధించే సంస్కృతికి ముగింపు పలకాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జన్మదినాలు.. వివాహ వార్షికోత్సవాలకు ఒక మొక్క"

**లింగంపేట సర్పంచ్ వినూత్న ఆలోచనకు ప్రశంసలు**

భీమారం, ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణను ప్రజల దైనందిన జీవితంతో ముడిపెడుతూ భీమారం మండలం లింగంపేట గ్రామ సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమం గ్రామ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతోంది. "జన్మదినం – వివాహ వార్షికోత్సవం అంటే ఒక మొక్క" అనే సంకల్పంతో గ్రామంలో ప్రతి కుటుంబాన్ని పచ్చదన దిశగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామంలో ఎవరికైనా పుట్టినరోజు లేదా వివాహ వార్షికోత్సవం వచ్చిన సందర్భంలో ఆయా కుటుంబాలకు మొక్కలను అందజేసి, స్వయంగా నాటించడం ఈ కార్యక్రమంలో భాగంగా కొనసాగుతోంది. పండుగలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబ ఆనంద క్షణాన్ని ప్రకృతి సంరక్షణతో అనుసంధానం చేయడం విశేషంగా నిలుస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం లింగంపేట గ్రామానికి చెందిన పలక ఆనందం జన్మదినాన్ని పురస్కరించుకొని, ప్రస్తుతం బతుకుదెరువు కోసం సౌదీ అరేబియాలో ఉన్న ఆయన తరఫున కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటించారు. విదేశాల్లో ఉన్నా తన గ్రామంపై, పర్యావరణంపై ప్రేమను చాటుకుంటూ ఆనందం పంపిన సందేశం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. సౌదీ అరేబియా నుంచి వాట్సాప్ ద్వారా స్పందించిన ఆనందం మాట్లాడుతూ, "ప్రతి గ్రామ సర్పంచ్ ఇలాంటి కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ గ్రామాల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడితే భీమారం మండలం జగిత్యాల జిల్లాలోనే పచ్చని, అందమైన మండలంగా గుర్తింపు పొందుతుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కల పెంపకం అత్యవసరమైందని, లింగంపేటలో చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గ్రామ అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం సమాజానికి అందిస్తోంది.

## పలువురు కాంగ్రెస్ పెద్దలను కలిసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త :









తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా నియాకమైన సందర్భంగా మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్ రావు లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నకిలీ, అనుమతి లేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్ఐ పోచంపల్లి సతీష్

చిట్యాల, మే 15 ప్రభాతవార్త:



నకిలీ, అనుమతి లేని బిటి 3 విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పలు ఫర్టిలైజర్స్, ఫెర్టిసైడ్స్, షాపులతోపాటు, అనుమానాస్పద స్థలాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ మండలం బీటీ 3 విత్తనాలను విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ బిటి 3 విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. లైసెన్సులు కలిగిన షాపుల్లో విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు పొందాలని పేర్కొన్నారు. గత ఏడాది బి టి 3 విత్తనాలను అక్రమంగా విక్రయించారనే నేపథ్యంలో ఈ ఏడాది అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలో భాగంగా దాడులు నిర్వహించిన ట్లు తెలుస్తోంది. తనిఖీలు చేసిన వారిలో ఏఈఓలు ఎం. దీపక్ , సిహెచ్. సన్నీ, మొగిలి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేజ్ రికగ్నిషన్ యాప్" ద్వారా చేయూత

**పెన్షన్ లబ్ధిదారులకు లైవ్ ధృవీకరణ ప్రారంభం**

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలో చేయూత పింఛన్ లబ్ధిదారులకు "పేజ్ రికగ్నిషన్ యాప్" ద్వారా లైవ్ ధృవీకరణ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో కార్యదర్శులు, సిబ్బంది ద్వారా లబ్ధిదారుల వివరాలను ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ సహాయంతో పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ద్వారా నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష ్యమని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి లైవ్ ధృవీకరణ చేపట్టి, వివరాలను ఆన్లైన్లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా చనిపోయిన లబ్ధిదారులను గుర్తించి జాబితా నుంచి తొలగించడానికి అవకాశం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఇతర చేయూత పథకాల లబ్ధిదారులు అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ కోరారు.

## అగ్నిప్రమాదంలో మామిడి తోట దగ్ధం

**రైతుకు భారీ నష్టం**

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ – రాంపూర్ శివారులో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో రైతుకు చెందిన మామిడి తోట పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంగళి గంగారాం కు చెందిన సుమారు రెండు ఎకరాల మామిడి తోటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో చేతికొచ్చిన మామిడి పండ్లు, కాయలు పూర్తిగా కాలిపోవడంతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. సుమారు రూ.2 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఏడాది పొడవునా శ్రమించి సాగు చేసిన పంట అగ్నికి ఆహుతి కావడంతో కుటుంబం తీవ్ర నిరాశలో మునిగిపోయింది. అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అప్పటికే తోటలోని చెట్లు, పండ్లు భారీగా దగ్ధమయ్యాయి. ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి, ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు అంగళి గంగారాం వేడుకుంటున్నాడు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బార్లు, పర్మిట్ రూములు, వైన్సులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని రూ.17వేల 3వందల జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, కోఆర్డినేటర్ హేమంత్, జవాన్లు విష్ణు వర్ధన్, నితిన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ వెంకట్రావుపేటలో సమ్మర్ క్యాంప్, లైబ్రరీ డే కార్యక్రమాల పరిశీలన

భీమారం, ప్రభాతవార్త :

పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ వెంకట్రావుపేటలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్, లైబ్రరీ డే కార్యక్రమాలను మండల విద్యాధికారి యల్లా మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్, కాలిగ్రఫీ, క్రీడలు తదితర సృజనాత్మక కార్యక్రమాలను వీక్షి ంచి వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే వేదికగా సమ్మర్ క్యాంప్ ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. లైబ్రరీ డే కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందుతుందని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాన వికాసంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు

–కలెక్టర్ కె హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త :**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలని కలెక్టర్ కె హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రజాపాలన–ప్రగతిప్రణాళిక కార్యక్రమములో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ దినోత్సవము కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కామడే అనిల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు జిల్లా విద్యా శాఖా అధికారి లలితతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలను చదవడం ద్వారా ఉద్యోగ ఉపాది మార్గాలె కాకుండా జ్ఞానవికాసంతో మధురానుభూతి ఆనందం పొందడానికి ఉపయోగపడుతుందని, యువత పుస్తకాలు చదవడం తప్పని సరిగా అలవర్చుకోవాలన్నారు. గ్రంధాలయాలలో ఎన్నో నవలలు, చరిత్రకు సంబందించిన



పుస్తకాలు అందుబాటులో వుంటాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కొరకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంధాలయాలు చక్కని వేదిక అని అన్నారు. గ్రంధాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రంధాలయములో సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన వారిని శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు జిల్లా గ్రంధాలయ శాఖ అధికారులు పాఠకులు, కవులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు

మీడియా ప్రతినిధులకు సన్మానం చేసిన ఉపాధ్యాయ బృందం

సమాజ శ్రేయస్సులో మీడియా పాత్ర గొప్పదని వ్యాఖ్య

**చెన్నూరు, మే 15, ప్రభాతవార్త ;**



సమాజ శ్రేయస్సుకోసం నిరంతరం శ్రమించే వారే పాత్రికేయులని కిష్ఠంపెట్ దిగ్రీకలాశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్మండలం కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులను కళాశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర కకీలమని అన్నారు. సమాజంలో ఎదురవుతున్న ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వాటి పరిష్కారానికి బాటలు వేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు.

**ప్రభుత్వ పథకాల చేరవేతలో అగ్రగామి..**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలోని సామాన్య ప్రజలకు సైతం చేరవేయడంలో మీడియా విశేష సేవలు అందిస్తోందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం వి పట్వర్ధన్ పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమాజ చైతన్యానికి తోడ్పడుతున్న విలేకరుల సేవలు అభినందనీయమని వారు అభినందించారుఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం.వి. పట్వర్ధన్, ముఖ్య అతిథి మహవాది సుభాష్, వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ అధ్యాపకులు మరియు స్థానిక విలేకరులు పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పొనకల్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**జన్నారం, మే 15, ప్రభాతవార్త:**



జన్నారం మండలం పొనకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నెమ్మదిగా సాగుతుండడం గమనించి కాంపౌండ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్కయ్య, ఎం పి డి వో ఉమర్ షరీఫ్, ఎ ఎమ్ సి ఛైర్మన్ దుర్గం లక్షీ మ్రనారాయణ, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యులు మోసిన్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

ఆర్ డి ఓ మధుసూదన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ పాల్గొని, ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. 2002 ఓటర్ జాబితాలో ఉన్న తల్లిదండ్రులకు, 2025 జాబితాలోని వారి వారసులను అనుసంధానించే 'ప్రాజెనీ మ్యాపింగ్' ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ నెలాఖరు నాటికి 90 శాతం పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జూన్ 25 నుండి జూలై 24 వరకు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న డీఎస్పీలకు ఘన సన్మానం

సేవలను కొనియాడి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసింగ్ కార్యక్రమాల అమలులో విశేష సేవలందించిన డీఎస్పీలు రఘు చందర్, శ్రీనివాస్ లు బదిలీపై వెళ్లనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బదిలీపై వెళ్లనున్న అధికారులకు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. ముఖ్యంగా పండుగలు, ఎన్నికలు, ప్రత్యేక బందోబస్తు విధులు, నేర నియంత్రణ, యువతలో మత్తు పదార్థాల నిర్మూలన వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా పనిచేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రతి అధికారి తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ ప్రజల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని, అదే పోలీసింగ్‌కు అసలైన గుర్తింపని ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం ఉంటే ప్రజల ఆదరణతో పాటు ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన సేవా తత్వంతో పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని, తమ అనుభవంతో పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లనున్న డీఎస్పీలు కూడా జగిత్యాల జిల్లాలో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పనిచేయడం గర్వంగా భావిస్తున్నామని తెలిపారు. అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, రఘు చందర్, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## ఉద్యమకారుల ముందస్తు అరెస్ట్

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా తెల్లవారుజామున ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులను ముందస్తు అరెస్టు చేసిన ఎస్ఐ కిషన్ పోలీస్ సిబ్బంది అరెస్టయినా ఉద్యమకారులు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ పెద్దపెల్లి జిల్లా ఆర్ఎంపీపీ ఎంపీ విభాగం జిల్లా అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ మండల అధ్యక్షులు సాతూరి రాజేశం జిల్లా ఉపాధ్యక్షులు వేయిగండ్ల తిరుపతి వేయిగండ్ల వెంకట్రాజం మాచర్ల రవీందర్ గౌడ్ అక్కల సుధాకర్ పల్లె కుమారస్వామి ఉడుత రాజయ్య ఇట్ట వేణి ఎల్లయ్య రామినేని కుమారస్వామి గుండమల్లయ్య వేల్పుల సదాశివ్ తదితర ఉద్యమకారులను అరెస్టు చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి జేకే శేఖర్ యాదవ్

గేట్ల బహుకరణ



**జూలపల్లి, ప్రభాతవార్త:** పెద్దాపూర్ గ్రామ గౌడ కులస్తుల కులదైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల సందర్భంగా గౌడ కులస్తులు పట్నాలకు రావాలని బీజేపీ రాష్ట్ర నాయకులు జేకే శేఖర్ యాదవ్ కి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం పూర్తి అయ్యింది. కాంపౌండ్ కీ గేట్లు లేక జంతువుల వల్ల ఇబ్బంది అవుతుందని గౌడ సంగం అధ్యక్షులు పల్లె రాములు, ఉపాధ్యక్షులు తీగల అశోక్ శేఖర్ యాదవ్ కి తెలియజేయగా వారు వెంటనే స్పందించి ఆలయానికి కావాల్సిన పెద్ద గేటు, చిన్న గేటుకీ సంబందించిన పూర్తి ఖర్చు అందాదా 60,000/ రూపాయలు తానే పూర్తిగా అందిస్తానని పట్నాల మహోత్సవం వరకు గేట్లు బిగిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంగం నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ గడ్డమిడి శ్రీనివాస్, పనుగట్ల కనుకయ్య, ఉయ్యాలా వెంకటేశం, గుండు చంద్రమోళి, బుర్ర నర్సయ్య, అల్లాడి శేఖర్, బుర్ర శంకర్, గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 355 పడకల ఆస్పత్రి పనులు వేగవంతం చేయాలి

అదనపు నిధుల మంజూరుకు చర్యలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న 355 పడకల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి నిర్మాణానికి ప్రారంభంలో రూ.160.3 కోట్లు మంజూరయ్యాయని, ప్రస్తుతం పనుల పూర్తి కోసం సుమారు రూ.205 కోట్ల వ్యయం అవసరమవుతోందని తెలిపారు. అదనపు నిధుల మంజూరుకు సవరించిన అంచనాలతో ఇప్పటికే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. అదనపు నిధుల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమన్వయం చేస్తానని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆస్పత్రి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సాగాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరిశీలనలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సంబంధిత శాఖల అధికారులు, వైద్య అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## విద్యార్థుల నమోదుకు మహిళా సంఘాల సహకారం అవసరం

**ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామం లోని నాలుగు మహిళా సమైక్య సంఘాల సహకారం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వెల్లుల్ల గ్రామంలో శుక్రవారం మహిళ సంఘాల సమావేశంలో పాల్గొని, ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి బ్రేక్ ఫాస్ట్, పాలు, తొమ్మిది రకాల వస్తువులతో కూడిన వెల్కమ్ కిట్ లతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రశానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండ ప్రభుత్వం మహిళా సంఘాల అధ్యక్షులనే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులుగా, సభ్యులుగా పాఠశాలల ను నిర్వహిస్తున్నందున మీరు, మీ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలల మనుగడకు సహకరించాలని అయన కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోచంపల్లి లక్ష్మి, వ్యాయమ ఉపాధ్యాయులు కొమురయ్య, విఓ లు మాధవి, సునంద, రాధ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా 20న మెడికల్ షాపుల బంద్

**ఆన్‌లైన్ మందుల విక్రయాలు, భారీ డిస్కౌంట్లపై ఆగ్రహం**



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను అరికట్టాలని, నాసిరకం మందుల సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్పొరేట్ కంపెనీలు మెడికల్ రంగంలో అమలు చేస్తున్న భారీ డిస్కౌంట్ విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న మెడికల్ షాపుల బంద్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కొడిమ్యాల మండల కేమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం కొడిమ్యాల ఎమ్మార్వోకు, ఎస్సైకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఒకరోజు బంద్ కార్యక్రమాన్ని అర్థం చేసుకుని సహకరించాలని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మధు, ఉపాధ్యక్షులు ప్రవీణ్, మాజీ అధ్యక్షులు రఘునందన్, ఆర్ఎంపీ అధ్యక్షులు పులి వెంకటేష్, కేమిస్ట్‌లు మంచాల శ్రీనివాస్, ప్రభాకర్, విట్టల్, లింగం కుమార్, రంజిత్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాయలసీమ గౌడ్ను పరామర్శించిన మాజీ మంత్రి ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ శాఖలో రాజేశం గౌడ్ కి విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించబడింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తూ పలువురు ప్రముఖులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ మాజీ జెడ్పీటీసీ తుల ఉమ , రామ అదనపు కమిషనర్ రామ్ ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు రాజేశం గౌడ్ ని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం అందించిన సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైందని, రాజేశం గారు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు తిరిగి రావాలని ఆకాంక్షించారు."రాజేశం గారు పూర్తి ఆరోగ్యంతో కోలుకొని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలి" అని నాయకులు ఆకాంక్షించారు.

## మహిళా సాధికారతపై ప్రత్యేక అవగాహన సదస్సులు

**మహిళల భద్రత, రక్షణ చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లపై విస్తృత అవగాహన**

**బీర్ పూర్ ప్రభాత వార్త.** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖిలో భాగంగా శుక్రవారం బీర్పూర్ మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలకు,




అలాగే తుంగూర్ గ్రామంలోని ఖిశ్రీ సూర్య గ్రామైక్య సంఘంఖి సమావేశం లో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు స్వప్న, గౌతమి, హేమశ్రీలు పాల్గొని మహిళల భద్రత, హక్కులు మరియు సంక్షేమ పథకాలపై విస్తృతంగా వివరించారు. బాలికల సంరక్షణ: ఖిబేటి బచావో బేటి పడావోఖి ప్రాముఖ్యతను వివరిస్తూ, ఆడపిల్లల విద్య, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాల నిషేధ చట్టాలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్లకు బానిస కావడం, సోషల్ మీడియా వల్ల ఎదురయ్యే దుష్ప్రభావాల పట్ల బాలికలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఫైనాన్షియల్ స్కీమ్స్ మరియు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి వివరించారు. అందుబాటులో ఉండే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను 100 – పోలీస్ హెల్ప్‌లైన్ 181 – సఖి కేంద్రం (మహిళల రక్షణ) 1098 – చైల్డ్ హెల్ప్‌లైన్ (బాలల సంరక్షణ) 1930 – సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 14567 – వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 144416 – డ్రగ్స్ అడిక్షన్ నివారణ హెల్ప్‌లైన్ మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం సాధికారతే లక్ష్యంగా రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సుల్లో విఓఏ లు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ వర్కర్లు మరియు మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలనీ మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో విద్యాశాఖ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ – జగిత్యాల ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ స్టాండ్ జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ మరియు మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉత్తమ పాఠకులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం ద్వారా జ్ఞాన వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, స్థానిక కౌన్సిలర్ సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, ఎం.ఈ.ఓ చంద్రకళ, లైబ్రేరియన్ వసంత్, నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, పి ఆర్ టి యు టి ఎస్ అధ్యక్షులు ఆనంద్ రావు, టి పి యూ ఎస్ రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య, పాఠకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా సోమయ్య

మల్లాపూర్ ప్రభాతవార్త




మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాట్ల సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు జిల్లాలు మండలాలు నూతన అధ్యక్షులను ఎన్నుకొని పార్టీకి విస్తృతంగా సేవ చేసిన సోమయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడ నర్సింగ్ రావుకు, మండల నాయకులు జలపతి రెడ్డి రాజన్నకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీకి అహర్నిశల కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగం గా పుస్తక ప్రదర్శన.

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు కార్యక్రమం గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ పుస్తక ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం, మంచినీటి వసతిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, పిల్లల భద్రత, ఆరోగ్య రక్షణకు సంబంధించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సోమరెడ్డి, గ్రంథాలయధికారి భీమ్ రాజ్, వార్డు సభ్యులు కాషవత్తుల గంగా రెడ్డి, మహమ్మద్ షబ్బీర్, ఎనుగంటి నరేష్, అరికుప్పల రాజం, శనిగారపు నరేశ్, ముంజం భూమేశ్వర్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పోషించకుంటే చర్యలు తప్పవు

**ఆర్డీవో నరసింహ రావు.**

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** వయో వృద్ధులైన తల్లి తండ్రులను పోషించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని మెటుపల్లి ఆర్డీవో నరసింహ రావు అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని ఆర్డీవో కార్యా లయంలో ఆర్డీవో జి.నరసింహారావు ఆధ్వర్యంలో వివిధ రకాలైన సమస్య లున్న వయో వృద్ధులైన వారి కొడుకు, కోడల్లను శుక్రవారం పిలిపించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించారు. వయోవృద్ధులను పోషించ లేనిపక్షంలో చట్టమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విజయ లలిత, మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఒజ్జల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు మద్దెనపల్లి స్వామి, కార్యదర్శి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త



# మంత్రి తన సచీలత నిరూపించుకోవాలి

సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశం కోసం, ధర్మం కోసం పోరాడే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన తనయుడు బండి భగీరథ్ పై మంత్రి తన సచీలత నిరూపించుకోవాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ధర్మ పరిరక్షణ, దేశం కొరకు పోరాడే మంత్రి బండి సంజయ్ తన తనయుడిని పోలీసులకు అప్పగించకుండా ఎందుకు దాస్తున్నారంటూ ప్రశ్నించారు. భేటీకి బచావ్, భేటీకి పడావ్ అన్న బిజెపి నినాదానికి వ్యతిరేకంగా, భేటీకి చుపావ్ భేటీకి గిరావ్ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ధర్మం కోసం పాటుపడే మంత్రి బండి సంజయ్ తన కొడుకు విషయంలో నిజాయితీ చాటుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. గొప్పలు చెప్పుకోవడం కాదు పార్టీ కూడా అందుకు కట్టుబడి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. బండి భగీరథ్ విషయంలో ప్రభుత్వము స్పందించడం లేదన్న ఆరోపణలను ఖండించారు. బండి సంజయ్ కుమారుడి విషయంలో ప్రభుత్వము స్పోక్స్ కేస్ నమోదుకు ఆదేశించడంతోపాటు, సిట్ దర్యాప్తు ను ఏర్పాటు చేసిందన్నారు. చట్ట పరిధిలో ప్రభుత్వం ఎవరిని ఉపేక్షించదని అన్నారు. కేంద్ర ప్రభుత్వము వారికి క్వింటాలుకు రూ. 72 పెంచడంతోనే ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పార్టీ నాయకులు నేడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటే అవకాశాలున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కల్పించి వారి సొంతింటి కల సహకారం చేస్తుందని తెలిపారు. ఆర్థికంగా బాగా లేనప్పటికీ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, రాష్ట్ర టీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం, నాయకులు రాజశేఖర్ లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు

## వరి సన్న రకాలపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని బోటిమీదిపల్లె గ్రామ రైతులకు శాస్త్ర వేత్తలు, వ్యవసాయ అధికారులు కలిసి వానాకాలంలో చేసే సాగు పంటలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ టి అరుణ్ బాబు మాట్లాడుతూ వరి, పత్తి మరియు మొక్కజొన్న పంటలలో యూరియా వాడకం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వన అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారి అర్చన, ఉప సర్పంచ్ జి లతికా, విద్యార్థి రాకేష్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ వినయ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రం లోని బస్ స్టాండ్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొని మాట్లాడుతూరసమయి చేసిన కృషి మరవలేనిదన్నారు. తన యొక్క ఆటపాటలతో ధూమ్ ధామ్ లతో ప్రజలను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న, తిరుపతి, ముత్తయ్య, రమేష్, శ్రీనివాస్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు

## సముద్రాలింగాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రతిమ ఆసుపత్రి బస్సు, కారు, ద్విచక్ర వాహనం ఢీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కరీంనగర్ ప్రతిమ విజ్ఞాన విద్యా సంస్థకు చెందిన బస్సు, కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. బలంగా ఢీకొనడంతో కారు బుజ్జునుజ్జయింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇరువురి వ్యక్తులు తీవ్రంగా పడ్డట్లు సమాచారం. విషయం తెలియగానే స్థానికులు సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## త్వరితగతిన ధాన్యం తరలించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వాహకులను ఆదేశించారు. మండలములోని పొత్తూరు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. కేంద్రములో ఉన్న సమస్యలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకంలో అలసత్వం వద్దన్నారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ఆదేశించారు. అలాగే మార్కెట్ కమిటీ గోదాం తో పాటు రాజ రాజేశ్వర రైస్ మిల్లును తనిఖీ చేసి, ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాచకట్ల సురేష్, ఏ పి ఎం కుమార స్వామి, కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

## నాగం పేటలో బడిబాట ర్యాలీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని ప్రతి ఒక్కరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయ బృందము గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపిపి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మాజీ ఎంపిపి, బి ఆర్ ఎస్ నాయకులు సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు విధేయుడుగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి లు రమణారెడ్డి, ఐలయ్య, నాయకుడు నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



ముస్తాబాద్ ప్రభాత వార్త:

జిల్లావైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ముస్తా బాద్ మండలం చిప్పలపెల్లిలో గ్రామ సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యములో టీబీ ముక్త్ భారత్ అభియాన్ హెల్త్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి అఫీజ, టీబీ సూపర్ వైజర్ మహిపాల్, బేయ, లక్ష్మి ,ప్రసాద్, దయ్, రజిత, సాధికార సంఘం మండల అధ్యక్షులు సుద్దాలదేవయ్య, మరియు, గ్రామప్రజలు, పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త

:లో వోల్టేజ్ నివారణకై గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో 100 కె.వి సామర్థం గల నూతన ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం ప్రారంభించారు. అదనపు ట్రాన్సర్ ఏర్పాటుతో గ్రామంలో లో వోల్టేజ్ సమస్య తీరనున్నట్లు ఎస్ ఇ వేణుమాధవ్ తెలిపారు. అదేవిధంగా మండల పరిధిలోని నర్మాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సమీపంలో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఎస్ఈ తోపాటు డిఈ అంజయ్య, ఏడిఈ శ్రీనివాస్, ఆనంద్ కుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశోధనలో పారదర్శకత అవసరం

## వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

శాతవాహన విశ్వవిద్యాలయంలోని కామర్స్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యా వారోత్సవాలలో" భాగంగా పరిశోధక విద్యార్థుల కోసం క్రమబద్ధ సాహిత్య సమీక్ష కార్యశాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరికాంత్ అధ్యక్షతన నిర్వహించినట్లు ఒక



ప్రకటనలో శుక్రవారం తెలిపారు.ముఖ్య అతిథిగా వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు వారి పరిశోధనలలో భాగంగా ఉన్న సాహిత్యాన్ని క్రమబద్ధంగా శాస్త్రీయంగా సేకరించాలని తెలిపారు. ఒక క్రమపద్ధతిలో అంచనా వేయడానికి, పారదర్శకమైన ఫలితాలను తీసుకురావడానికి కావలసిన మెలకువలను నేర్చుకోవాలని అందులో భాగంగా పరిశోధకులు వివిధ రకాల ఆన్లైన్ డేటా బేస్ లను కూడా సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిశోధన చేయాలని తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య పెద్దపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనలో భాగంగా డాటాను సమీకరించుకోవాలని, నాణ్యతను అంచనా వేసుకొని మేలైన పరిశోధన చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యావారోత్సవాల సమన్వయ అధికారి డా. ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. కే పద్మావతి, డా. నజిముద్దీన్ మునావర్, డా. శ్రీవాణి కార్యశాల ఆర్గనైజర్స్, డా. కే తిరుపతి, డా. నరేష్, డా. మనోజ్ కుమార్, డా.శ్రీవిద్య, సావిత్రి, అధ్యాపకులతో పాటు సుమారు 45 మంది పరిశోధక విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ,గోవుల అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచడంతో పాటు విధుల్లో ఉండే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు, భద్రతా పరికరాలను సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ పరిధిలోని ముగ్దుంపూర్ చెక్‌పోస్టును సీపీ గురువారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ వసతి మినహా మిగిలిన రక్షణ పరికరాల కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందిస్తూ తనిఖీలలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా శనివారం నుండి ప్రతి చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల వసతులను విధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు.ఇకపై ప్రతి చెక్‌పోస్టు వద్ద రాత్రి వేళల్లో తనిఖీల కోసం 3 టార్చ్ లైట్లు, వాహనాలను నిలిపివేసేందుకు సిబ్బంది రక్షణ కొరకు 3 ఎల్ఈడీ బాటన్లు, అత్యవసర అలర్ట్‌ల కోసం సిబ్బంది వద్ద విజిల్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వీటితో పాటు చెక్‌పోస్టుల గుండా వెళ్లే ప్రతి వాహనం , వ్యక్తుల కదలికలను నిరంతరం రికార్డ్ చేసేందుకు వీలుగా 2 సీసీటీవీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి పక్కా నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో సిబ్బంది సుదూర ప్రాంతాల వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగినన్ని లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లను ధరించాలని, అత్యవసర సమాచార మార్పిడి కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ బేస్ సెట్లను ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. అలాగే చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే అనుమానాస్పద వాహనాల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చట్టవిరుద్ధమైన రవాణాకు అడ్డుకట్ట వేసేందుకే ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు, వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.



# ఎస్ వి బి ఇటుక బట్టి ..కార్మికుల పై యజమాన్య వేధింపులు నివారించాలి.

## సుంకరి సంపత్‌సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

పోరండ్ల గ్రామంలోని ఎస్ వి బి ఇటుక బట్టి లో పనిచేస్తున్న కార్మికులను యజమాన్యం వేధింపుల గురిచేస్తుందని నిన్న మధ్యాహ్నం గ్రామపంచాయతీ దగ్గర బయటనుంచి కార్మికులు తమ ఆవేదన వెల్లబుచ్చారు. కార్మికుల దగ్గరికి వెళ్లిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని



పరిష్కరించాలని జిల్లా అధికారులు కలెక్టర్ ,సిపి, జిల్లా లేబర్ అధికారు లకు ఫోన్ ద్వారా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.దీనిపైన స్పందించిన జిల్లా లేబర్ అధికారి వెంటనే అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మహమ్మద్ రఫీ,స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఏ సి ఎల్ చక్రధర్ రెడ్డి ని పంపించి కార్మికుల పోరండ్ల గ్రామం చేరుకొని కార్మికులతో మాట్లాడి యజమాన్యం వేధింపులు చేయరాదని యజమానులకు చెప్పడం జరిగింది. అనంతరం కార్మిక శాఖ అధికారులు ఇటుక బట్టి యజమానులకు కార్మికులకు మధ్య వచ్చిన తగాదాను పరిష్కరించి వారికి రావలసిన వేతనాలను ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇటుక బట్టి కార్మికుల పరిస్థితులను ప్రత్యేక బృందం తోటి విచారణ జరిపించి యజమానులు చేస్తున్న శ్రమ దోపిడిని గుర్తించి వేధింపులు గురిచేస్తున్నట్లయితే వారి పైన చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగింది. కార్మికులు పనిచేసే సమయంలో యజమానులు ఇష్టానుసారంగా బూతులు తిడుతున్నారని, కనీసం రెస్ట్ లేకుండా పనిచేస్తున్నారని, కొన్ని ఇటుక బట్టీలలో బాల కార్మికులు కూడా పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి ఆ యజమానుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వలస కార్మిక చట్టాన్ని, బాండెడ్ లేబర్ చట్టాన్ని కార్ఖానాలో అమల చేసేవిధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని మా దృష్టికి వచ్చిన సమస్యలను వ్రాత పూర్వకంగా జిల్లా కలెక్టర్ గారికి జిల్లా లేబర్ అధికారులకి వినతిపత్రం ఇస్తామని వాటిపైన వెంటనే స్పందించి ఒక స్పెషల్ డ్రైవ్ ని చేపట్టాలని కోరడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమ నేత, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకలను మానకొండూర్ మండల కేంద్రంలో శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ నేతలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో రసమయి బాలకిషన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎమ్మెల్యేగా పదేళ్లపాటు మానకొండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. రసమయి బాలకిషన్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పొరినంది కిషన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, అనిల్, నాయకులు దేవ సతీష్ రెడ్డి, రామంచ గోపాల్ రెడ్డి, పిట్టల మధు, శాతరాజు యాదగిరి, అడపా శ్రీనివాస్, గోపు ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నెల్లి మురళి,సందీప్, మునిగల్ల ప్రవీణ్, నామాల శ్రీనివాస్, రాజు యాదవ్, రామంచ ప్రవీణ్, మండల నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# మక్కలను వెంటనే కొనుగోలు చెయ్యాలి

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శుక్రవారం సందర్శించారు.



మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజులుగా తాము మార్కెట్ కు తీసుకొచ్చిన ధాన్యాన్ని మార్క్ ఫెడ్ కొనుగోలు చేయడం లేదని ఈ సందర్భంగా రైతులు గంగుల కమలాకర్ కు మొర పెట్టుకున్నారు. మార్కెట్ లో అసౌకర్యాలతో పాటు దొంగల బెడద ఉందని, తాగేందుకు తాగు నీరు, ఎండ నుంచి రక్షణకు నీడ కూడా లేదని వాపోయారు. దీంతో గంగుల కమలాకర్ మార్కెట్ అధికారులతో ఫోన్ లో సంప్రదించి గత 15 రోజులుగా మక్కలను కొనుగోలు చేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు పడే ప్రమాదం ఉందని కావున యుద్ధప్రాతిపదికన మక్కలను వెంటనే కాంటా పెట్టి, సరిపడా లారీలు పెట్టి గోదాంలకు తరలించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ లు పొన్నం అనిల్, ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్, సుంకి శాల సంపత్ రావు, గోనె నర్సయ్య, మంద రాజమల్లు, అరే శ్రీకాంత్, పబ్బతి రంగారెడ్డి, జువ్వాడి రాజేశ్వర్ రావు, రైతులు,పాల్గొన్నారు.

# ఆలిండియా పోలీస్ క్రీడా పోటీలలో ఏసీపీ మాధవి అద్భుత ప్రతిభ

## టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాల పంట

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో ఈనెల 9 నుండి 13వ తేదీ వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల" లో హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన గట్టి పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్ , బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర పోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు గుర్తింపునిచ్చారు.

హుజూరాబాద్ ఏసీపీ మాధవిటేబుల్ టెన్నిస్ విభాగంలో మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రజత పతకం సాధించారు. మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.ఎన్.జి.ఓ. విభాగం మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రాణించి కాంస్య పతకం సొంతం చేసుకున్నారు.బ్యాడ్మింటన్ విభాగంలో మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అద్భుత ఆటతీరుతో కాంస్య పతకం సాధించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవిని సిపి గౌష్ ఆలం , సహచర అధికారులు ఘనంగా అభినందించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.



హుజూరాబాద్ వార్త

## ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు సైకిల్ పై వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) శుక్రవారం సైకిల్ పై



మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను సందర్శించారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న శానిటేషన్ పరిశుద్ధ పనులను ఆయన పరిశీలించారు.మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో శానిటేషన్ పరిశుద్ధ పనులలో టీం వర్క్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అవసరమైతే తప్ప బైక్ కానీ వాహనం కానీ వాడాలని తెలుపడంతో అందుకు గాను సైకిల్ పై వార్డులను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి,స్థానిక కౌన్సిలర్ పాతకాల మోనికఅనిల్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్,సదానందం ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్జెడి.

.జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

విద్యా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన గ్రంథాలయ దినోత్సవ సందర్భంగా వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కాటిపల్లి సత్యనారాయణ రెడ్డి శుక్రవారం ప్రభుత్వ గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు నిరంతరం చదువుతూ ఉండండి ఎందుకంటే గ్రంథాలయం అనేది ఒక విజ్ఞాన భాండాగారం. ఇందులో దినపత్రికల నుంచి కథల పుస్తకాలు, విజ్ఞాన పుస్తకాలు, జీవిత చరిత్రలు ఇంకా అనేక రకాల



విలువైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయి. మీరు పాఠశాలలో కేవలం పాఠ్య పుస్తకాలు మాత్రమే చదువుతారు. కానీ లైబ్రరీలో ఇవన్నీ కూడా అందుబాటులో ఉంటాయి.కాబట్టి మీరు చదవడమే కాకుండా మీరు చదివిన విషయాలు మీ తల్లిదండ్రులకు కూడా చెప్పండి అని అన్నారు. ఈ సందర్భంగా లైబ్రరీ పుస్తకాలను చదవడం వల్ల ఏమి ఉపయోగం అని ఒక విద్యార్థిని అడగగా వీటిలో ఉన్న పుస్తకాలను చదివి నేను ఐఏఎస్ అవుతానని తెలిపారు. వెంటనేఅతనిని అభినందించారు. పోటీ పరీక్షలకు గ్రంథాలయం ఉపయుక్తంగా ఉంటుందని తెలిపి యువత తరచూ లైబ్రరీని సందర్శించాలని తెలిపారు. కవి రచయిత రావుల పుల్లా చారి, మంచి కట్ల భాస్కర్ లు రచించిన పుస్తకాలను ఆవిష్కరించి వారిని శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ మీరు ఇచ్చిన సూచనలు, సలహాలు తప్పకుండా మండలంలో అన్ని పాఠశాలకి తెలియజేసి తద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యా వారోత్సవాలకు సంబంధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు ని, పదవ తరగతి ఫెయిల్ అయిన రెమెడియల్ తరగతులను సందర్శించి విద్యార్థులకు సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోయల్ కార్ భారతి, లైబ్రేరియన్ కనకలక్ష్మి, ధ. ప్రధానోపాధ్యాయులు డిఎం శోభారాణి, సమ్మిరెడ్డి, తిరుమల, రాధిక, పంజాల జ్యోతి, ఉపాధ్యాయులు పూరుగొండ సత్య ప్రసాద్, కొంపెల్లి సంజీవ్, పుర ప్రముఖులు, విద్యాభిమానులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన దళిత బంధు బాధితులు.....

### స్పందించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని కొత్త మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం దళిత బంధు బాధితులు బైఠాయించారు.దళిత బంధు డబ్బులు రాని వారికి దళిత బంధు డబ్బులు ఇప్పించాలని దళిత బంధు బాధితులు ఆందోళనకు దిగారు. మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)



కు వినతిపత్రం సమర్పించారు.స్పందించిన మున్సిపల్ చైర్మన్ మెలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని తీసుకున్న విషయం తెలిసిందే అని దళిత బంధు పథకం కొంత మందికి పూర్తి దళిత బంధు అందిందని కొందరికి 2వ విడత అందాలని సంబంధిత అధికారులతో దళిత బంధు అందరికీ అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్,చంద రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి.... ఎస్సై.

.వీణవంక,ప్రభాతవార్త:

క్రికెట్ ఆటగాళ్లు తమ ప్రతిభను కనబర్చి స్థాయిలో రాణించాలనీ ఎస్సై ఆవుల తిరుపతి,గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్ర ప్రసాద్ అన్నారు.శుక్రవారం వీణ వంక మండల కేంద్రంలో శివాజీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యములో క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా ఎస్సై ఆవుల తిరుపతి,గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ లు ప్రారంభించారు.దీనికి ముందు వారు ఆటగాళ్లను పరిచయం చేసుకొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై , సర్పంచ్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ద్వారా క్రీడా కారులు తమ ప్రతిభను మెరుగు పరచుకోవచ్చన్నారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు



క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యశోద,ఉప సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్,యూత్ అసోసియేషన్ సభ్యులు భోగం అనిల్,గుర్రం రంజిత్,సంతోష్ లతో పాటు క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాయుధాలు - సామాజిక మార్పుకు చోదక శక్తులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

అక్షరాయుధాలు - సామాజిక మార్పుకు చోదక శక్తులు అని వరంగల్ ఆర్జేడి కాటిపల్లి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా హుజూరాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హుజూరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నంది అవార్డు గ్రహీత రావుల పుల్లాచారి తను రచించిన పుస్తకాలను, సంపుటాలను గ్రంథాలయానికి అందజేశారు. మరో కవి మంచికట్ల భాస్కర్ సైతం తాను రచించిన పుస్తకాలను గ్రంథాలయానికి అందించారు. ఇలాంటి కవులు రచించిన పుస్తకాలు గ్రంథాలయాల్లో ఉండడం వల్ల అవి చదువుతున్న పాఠకులు విజ్ఞానవంతులవుతారని, వివిధ విషయాల పట్ల పరిజ్ఞానం పొందుతారని అన్నారు. ఈ సందర్భంగా కవి రావుల పుల్లాచారిని ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోయల్కార్ భారతి, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, లైబ్రేరియన్ కనకలక్ష్మి, ఆంధ్రాస్ శ్రీనివాస్, సమ్మిరెడ్డి, డిఎం శోభారాణి, తిరుమల, రాధిక, పంజాల జ్యోతి, సీతర్ఫేలు రంగు దామోదర చారి, అమరేందర్ గౌడ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందకుంట మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండల కేంద్రంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరము గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించినట్లు ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధారా సురేష్




శుక్రవారం ప్రారంభించి అనంతరం వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో శ్రీనివాస విజన్ సెంటర్ హుజురాబాద్, మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్, శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ హనుమకొండ వైద్యులు పాల్గొని 196 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసిజి కంట మరియు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి ఉచితంగా మందులు, కంటి చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్ చేపిస్తామని కంటి పరీక్ష నిపుణులు శ్రీనివాస్ తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న డాక్టర్స్, సిబ్బందికి మధురమ్మ ట్రస్టు వారు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ శిబిరంలో హాస్పిటల్స్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్లలో మున్సిపల్ అధికారుల అకస్మిక తనిఖీలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ నేతృత్వంలో శుక్రవారం పట్టణంలోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్లపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వాగత్, అవంతి, నాగేంద్ర బార్ అండ్ రెస్టారెంట్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

-- కిచెన్ రూమ్‌లపై ప్రత్యేక నిఘా

ముఖ్యంగా కస్టమర్లకు అందించే ఆహార పదార్థాల నాణ్యత, వంటగదుల (కిచెన్) నిర్వహణను అధికారులు పరిశీలించారు. పారిశుద్ధ్య లోపాలు, కాలపరిమితి తీరిన (ఎక్స్‌పైరీ) ఆహార పదార్థాల వాడకంపై నిఘా పెట్టారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ యాజమాన్యాలు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి మాత్రమే వ్యాపారాలు నిర్వహించాలని, వంట గదులు అత్యంత శుభ్రంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే సహించేది లేదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కోవిడ్ తదితర ఆరోగ్య జాగ్రత్తలు, పారిశుద్ధ్య సూత్రాలు పాటించాలని అన్నారు. ఈ ఆకస్మిక దాడుల్లో కమిషనర్‌తో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ధరిపల్లి కిరణ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.



# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పనులపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనుల అమలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే 25 రోజుల్లో కార్మికుల హాజరు గణనీయంగా పెంచి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నెలాఖరు వరకు ఎక్కువ మంది కార్మికులను సమీకరిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి మండలంలో కనీసం 200 మంది కార్మికులతో ఉపాధి హామీ పనులు నిర్వహించాలని, పాలకుర్తి, ముత్తారం, ఓదెల, సుల్తానాబాద్, పెద్దపల్లి, ధర్మారం మండలాల్లో కనీసం 150 నుంచి 200 మంది వరకు కార్మికుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల మధ్య కార్మికుల మొబిలైజేషన్ జరిగేలా చూడాలని, ప్రతి మండలంలో సగటున 305 మంది వరకు హాజరు సాధించే లక్ష్యంతో పని చేయాలని తెలిపారు. కార్మికులు చేసిన పనికి ఎంత చెల్లింపు వచ్చిందో అదే రోజున స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని మండలాల్లో ఆఫ్ కార్డుల సమస్యలు ఉన్నాయని గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో ప్రధాన పనులు, ఎంఎంఎస్ నమోదు, సగటు హాజరు, అవసరమైన అభివృద్ధి పనులు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ముత్తారం, జూలపల్లి, శ్రీరాంపూర్ మండలాల్లో పాడైపోయిన కాలువల పూడికతీత పనులను ప్రాధాన్యతతో చేపట్టి సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షి స్తూ రద్దు చేసిన ఇళ్లను ఇతర అర్హులైన లబ్ధిదారులకు వేగంగా కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం 605 శాంక్షన్ ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రౌండింగ్ పూర్తిచేసిన ప్రతి ఇంటికి 5 రోజుల్లోపు శాంక్షన్ ఆర్డర్లు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కనీసం 10 నుంచి 15 ఇళ్లకు గృహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎల్3 నుంచి ఎల్1కు మార్పుల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఫీల్డ్ స్థాయిలో పరిశీలన అనంతరం గెజిటెడ్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. వచ్చే వారం వ్యక్తిగత ఐహెచ్‌హెచఎస్ శాంక్షన్లు జారీ చేయాలని, అవసరమైన చోట చీటా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లులు జమ అయిన అనంతరం స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న 2బిహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్ పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఎంపీడీవోలు, ఈఈ పీఆర్, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది.. పఠన సంస్కృతికి మార్గదర్శి

-జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

-రూ.5 కోట్లతో పెద్దపల్లిలో అత్యాధునిక గ్రంథాలయ భవనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాల్లో 5వ రోజున "గ్రంథాలయాలు జ్ఞానానికి పునాది, పఠన సంస్కృతికి మార్గదర్శి" అనే అంశంపై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన జిల్లా విద్యాశాఖాధికారి జి. శారదతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పఠన చర్చా వేదికలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలు మాత్రమే కాదని, అవి సమాజ జ్ఞానానికి పునాదులని కొనియాడారు. జిల్లాలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత కోసం సుమారు రూ.5 కోట్ల భారీ వ్యయంతో అన్ని రకాల అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. గ్రంథాలయాలు పుస్తక పఠనానికి అత్యంత ప్రశాంతమైన కేంద్రాలని, రీడర్స్‌తో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం వివిధ రకాల పోటీ పరీక్షల పుస్తకాలు ఇక్కడ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ ఎడ్యుకేషన్ వీక్ సందర్భంగా మొత్తం 253 పుస్తక ప్రదర్శనలు, 224 పఠన సమీక్షా సమావేశాలు, 171 అంశాధారిత చర్చలు, 143 డిజిటల్ లైబ్రరీ అవగాహన కార్యక్రమాలతో పాటు 27 పుస్తక దాన కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. ఈ మొత్తం కార్యక్రమాల్లో జిల్లావ్యాప్తంగా సుమారు 1,969 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు భాగస్వాములయ్యారని హర్షం వ్యక్తం చేశారు

# గంజాయి సరఫరా నియంత్రించడమే లక్ష్యం

గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గంజాయి సరఫరా నియంత్రించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ ప్రాంతం, కార్గో పార్సిల్ కేంద్రాలు, దుకాణాలు, పాన్ షాపులతోపాటు పలు బస్సుల్లో నార్కోటిక్ వింగ్ ఇన్‌స్పెక్టర్ ఎం. రాజ్‌కుమార్ సమన్వయంతో నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌లతో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. తనిఖీలలో బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద ఉన్న బ్యాగ్ దగ్గరకు స్నిఫర్ డాగ్ వెళ్లి వాసన చూడడంతో అతడిని తనిఖీ చేయగా, బ్యాగ్‌లో పొగాకు తంబాకు ప్యాకెట్ లభించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, విక్రయిస్తున్నా ప్రత్యేక శిక్షణ పొందిన ఈ డాగ్ క్షణాల్లో గుర్తించే సామర్థ్యం కలిగి ఉందని అన్నారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు, చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు, గుట్కా, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించిన పక్షంలో కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేసి వివరాలను సేకరించినట్లు వెల్లడించారు. గంజాయి, మత్తు పదార్థాలు బస్సులు, రైల్వే మార్గాలు, ప్రైవేట్ వాహనాలు, కార్ల ద్వారా తరలిస్తున్నారని, ప్రయాణికులు బస్సులు, రైళ్లలో ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాగులతో కనిపించినా, మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దపల్లి వార్త



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

సాగు మెళకువలపై అవగాహన సదస్సు

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సూచించిన ముఖ్యమైన అంశాలు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. పెట్టుబడి తగ్గింపు అధిక దిగుబడి శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనవసరపు ఖర్చులను తగ్గించుకోవచ్చని, తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ వివరించారు. ఆధునిక యంత్రాల పనితీరు డ్రోన్ల వాడకం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, ఏఈఓ కిరణ్మయి లతో పాటు అధిక సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు. సదస్సు ముగింపులో రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో చర్చించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# నేడు మారేడుగొండలో ఉచిత కంటి వైద్య శిబిరం

గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

మారేడుగొండ గ్రామ సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామ పంచాయతీలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గుర్రం దేవేంద్ర నాగరాజు తెలిపారు. శనివారం మారేడుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లయన్స్ క్లబ్, బీ.పీ.ఎల్ విజన్ కేర్ సహకారంతో ఈ శిబిరం జరగనుందని తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని వివరించారు. శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కంటి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని కోరారు. కంటి ఆరోగ్యం జీవిత భాగ్యమని, దృష్టి లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారించవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9059450702 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# రాఘవపూర్‌లో సోలార్ ప్రాజెక్ట్ పనుల పరిశీలన

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్‌లో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్ట్ పనులను అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతపండు సంపత్ పరిశీలించారు. శుక్రవారం రాఘవపూర్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో సందర్శించిన చైర్మన్, పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పన్నపేట సొసైటీ ఆధ్వర్యంలో 4 కోట్లతో ఈ సోలార్ ప్రాజెక్ట్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని, ప్రాజెక్ట్ పూర్తి చేసి త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సొసైటీ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంట సీఈఓ తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

# వరి కొయ్య కాళ్లు కాల్చితే సర్పంచులు జరిమానా వేయవచ్చు

**మల్యాల లో రైతు ముంగిట్లో**

**శాస్త్రవేత్తల కార్యక్రమం పాల్గొన్న**

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

మల్యాల /ప్రభాతవార్త

రైతులు వరి కోతల అనంతరం పొలంలోని వరి కొయ్య కాళ్లు కాల్చవద్దని , ఈ విషయంలో రైతులు అవగాహన కల్పిస్తున్నామని, నిబంధనలను పాటించకపోతే వరి కొయ్య కాళ్లు కాల్చితే జీవో ఎంఎస్ నం, 27 ప్రకారం రూ, 5 వేల వరకు గ్రామపంచాయతీ సర్పంచ్ జరిమానా విధించ వచ్చునని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారి వి, భాస్కర్ అన్నారు,



శుక్రవారం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి హాజరయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు వరి పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియ దున్నాలని పంట అవశేషాల యాజమాన్యం చీడపీడల నివారణ కు వేసవిలో లోతు దుప్పులు దున్నాలని సూచించారు, అంతేకాకుండా వేసవి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంట వేసుకోవడం వల్ల అధిక లాభం పొందే అవకాశం ఉందని, పంటల యాజమాన్యం ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న వివిధ పథకాలు పరికరాలు అంశాలపై అవగాహన కల్పించారు, ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువులు వాటి ఉపయోగాలు, పామాయిల్ పై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, మోతాదులోనే యూరియా వాడకం, పంటల మార్పిడితో అధిక లాభాలు వంటి అంశాలపై ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వివరించారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఈవోలు మంజుల, శ్రీలేఖ, శ్రీనివాస్ లతోపాటు పలువురు సర్పంచులు, రైతులు పాల్గొన్నారు,

# చొప్పదండి వార్త



## గర్భవతికి రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

మల్యాల /ప్రభాతవార్త




మల్యాల మండల కేంద్రానికి చెందిన షేక్ ఫజియా బేగం అనే గర్భవతికి అత్యవసరంగా రక్తం అవసరమని జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పేర్కొనడంతో, విషయం తెలుసుకున్న బీసీ కాలనీకి చెందిన యువకుడు, మల్యాల లోని ఎస్ ఎస్ జిమ్ నిర్వాహకులు, షేక్ శంషుద్దీన్ స్పందించి శుక్రవారం వెంటనే జగిత్యాల ఆసుపత్రికి వెళ్లి ఓ పాజిటివ్ రక్త దానం చేశాడు, ఈ సందర్భంగా ఆసుపత్రి వర్గాలు శంషుద్దీన్ ని అభినందించారు,

## ధాన్యం కేంద్రాల్లో లారీ డ్రైవర్ కు బస్తాకు రూపాయి వసూళ్ల దందా

**కొత్త సంప్రదాయానికి తెర లేపారని**

**మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ విమర్శ**

మల్యాల /ప్రభాతవార్త



రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే లారీ డ్రైవర్ కు బస్తాకు రూపాయి చొప్పున వసూళ్లకు కొత్త సాంప్రదాయానికి తెరలేపారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆరోపించారు, శుక్రవారం మండలంలోని సర్వపూర్ లో స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు, రైతుల ధాన్యం కు క్వింటాలకు కిలోకి మించి కటింగ్ చేస్తే పీడీ యాక్ట్ పెడతా మనీ ఇప్పుడు క్వింటాల్కు 7 నుండి 8 కిలోలు కటింగ్ చేస్తున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు, అనేక కేంద్రాలలో ధాన్యం తూకం వేయకుండా ఎక్కడకుప్పలు అక్కడే ఉంటున్నాయని అనేక కేంద్రాల్లో లారీలు హామాలీల సమస్య నెలకొందని, ధాన్యం తూకం లేక పోవడంతో హమాలిలకు పని లేక వెళ్ళిపోతున్నారన్నారు, రైతులను ఇబ్బంది పాలు చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాదని, ఇప్పటికైనా అధికార యంత్రాంగం నిరక్ష ్యం వీడి ధాన్యం కొనుగోలు చేపట్టాలని ,లేకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పేర్కొన్నారు, కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి మాజీ ఉప సర్పంచ్ కొండ బత్తిని త్రినాథ్, తిరుపతి గౌడ్, తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, మాజీ వార్డు సభ్యులు మిట్టపల్లి దశరథం మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య, అరుణ్ , చందు, రూపేష్,, శేఖర్ పాల్గొన్నారు,

## ముంపు గ్రామం పై పునఃసర్వే చేపట్టిన భూ సేకరణఅధికారులు

గంగాధర, ప్రభాతవార్త :



గంగాధర మండలం నారాయణ పూర్ గ్రామం గత ప్రభుత్వ హయాంలో నారాయణ పూర్ ను కొద్ది భాగం మాత్రమేరిజర్వాయర్లో ముంపు గ్రామంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో నారాయణపూర్ గ్రామాన్ని మొత్తాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని జిల్లా కలెక్టర్కు పలుమార్లు వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలోముంపునకు గురి అవుతున్న ఇండ్లు ఇంటి స్థలాలను గుర్తించి వివరాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడంతోమరోసారి ముగ్గురు సభ్యులచే విచారణ జరిపిస్తామని కలెక్టర్ చిత్ర మిశ్ర ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం నాడు ప్రజాభిప్రాయసేకరణ గ్రామంలో చేపట్టారు. ఈప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థులందరూ ముక్తఖంటముతో గ్రామము మొత్తాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని కోరారు. ఈ మేరకు ప్రత్యేక భూసేకరణ అధికారి ఆర్డీవోమహేశ్వర్ మాట్లాడుతూ... ప్రజాభిప్రాయానికి అనుకూలంగా కలెక్టర్ కు సభ్యుల బృందం నివేదికను అందిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ దీకొండ బాబ లక్షి ్మ మధు రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, ఇరిగేషన్ డి ఈ ఏ ఈ ఎంపీడీఓ రాము పంచాయతీ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కళావతి, నిఖిల, సర్వేయర్ రాకేష్ ఆర్ఐ రజినీకాంత్ రెడ్డికార్యదర్శిఉప సర్పంచ్ మాజీ సర్పంచ్ జాకీర్ హుస్సేన్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు..

## చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలి

**చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్**

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంట్రాక్టర్ సంబంధిత అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ నిర్మాణ పనులు నాణ్యత లేకుండా చేస్తున్నారని సంబంధిత అధికారులపై మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు నిబంధనల ప్రకారం చేయాలని కోరారు. శుక్రవారం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వడ్లూరి సరిత మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు నాణ్యత లేకుండా చేస్తున్నారని నాణ్యతతో పనులు చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులలో భాగంగా పోస్తున్న బీడీ రోడ్డు నాణ్యత లేకుండా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. పాత బీటీ రోడ్డుపై మళ్లీ బీటి రోడ్డు వేస్తే రోడ్డు చెదిరి పోయే ప్రమాదం ఉందని, పాత బీటి రోడ్డు తీసివేసి నూతనంగా పోసే రోడ్డు నాణ్యతతో రోడ్డు పోయాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులకు సంబంధించి ప్రొసిడింగ్ కాపి అందించి నిర్మాణ పనులు నాణ్యతతో చేసే విధంగా చూడాలని ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టకపోతే కాంట్రాక్టర్ సంబంధిత అధికారుల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, కొట్టే సునీత అశోక్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, వడ్లూరి అనుష శ్యామ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తోడేటి దేవిడ్, చత్రపతి తదితరులు పాల్గొన్నారు

## సేవా నిరతిని చాటుకున్న సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణం లో యూనియన్ బ్యాంక్ పరిధిలో చిత్తు కాగితాలు కాల్చి వేస్తుండటం తో కాలిన బూడిద అంత ఇళ్లలోకి కొట్టుకు వస్తుండటం తో వార్డు ప్రజలు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు అనుమాండ్ల సత్యం దృష్టికి తీసుకు రావడం తో వెంటనే స్పందించిన సత్యం రెండు సిమెంట్ గాజులను ఉచితంగా తీసుకు వచ్చి ఆ ప్రాంతంలో పెట్టారు. చెప్పగానే పరిస్థితి ని అర్థం చేసుకొని సిమెంట్ కుండీలను ఏర్పాటు చేసిన సత్యం ను వార్డు ప్రజలు అభినందించారు.




## ఘనంగా శ్రీ మాడలేశ్వర స్వామి ఉత్సవాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీమడలేశ్వర స్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన రజక సంఘం భవనంలో పుణ్య వచనం నిర్వహించి ప్రారంభించిన అనంతరం, మాడేలేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, సాముహిక కుంకుమార్చన, పోచమ్మలకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై స్వామి వారిని దర్శించుకన్నారు,కాగా,శుక్రవారం కుల బాంధవుల ఇంటి భోజనాల కార్యక్రమాలను వైభవంగా జరిపినట్లు రజక సంఘం నాయకులు కనగర్తి నరేష్ తెలిపారు,

## ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ స్తంభం ఏర్పాటుపై లోక యుక్త లో ఫిర్యాదు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తాటిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో నిబంధనలకు వ్యతిరేకంగా ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ కోసం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారని ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త లో ఫిర్యాదు చేసినట్లు మండబిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుంకేపాక టైటాస్విలేకరులకు తెలిపారు, దీనివల్ల విద్యార్థులకు వర్షాకాలంలో పెను ప్రమాదం పొంచి ఉందని, ఇందుకు గ్రామపంచాయతీ తీర్మానం చేయడం , ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించడం, వేసిన స్తంభం పక్కనే పాఠశాలకు కిచెన్ రూమ్ గదికి శంకుస్థాపన చేయడం వంటి అనాలోచిత చర్యలపై లోక యుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు, అంతేకాకుండా ఈ విద్యుత్ స్తంభం వల్ల విద్యార్థులకు భద్రత లేకుండా పోతుందని, ఈ విషయమై జగిత్యాలలో జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించు కోవడం లేదని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా లోకాయుక్త కు ఫిర్యాదు చేసినట్లు టైటాస్ తెలిపారు,

# పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

### మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారువేములవాడ పట్టణంలోని ఎల్లమ్మ దేవస్థానం ప్రాంతంలో గల స్వజాల బావి ప్రక్కన వైకుంఠ ధామానికి 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వైకుంఠ ధామం (స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల లభ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రగతిలో ప్రజలు, మున్సిపల్ యంత్రాంగం భాగస్వాములు కావాలని, అభివృద్ధి పనులకు అందరూ పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు.స్థల పరిశీలన అనంతరం పుల్కం రాజు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా మాట్లాడారు. వేములవాడ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రస్తుత పాలకమండలి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణ, అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం వంటి అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.ముఖ్యంగా నాలుగో వార్డులో సుమారు 80 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ పనులను ఎలాంటి అలసత్వం లేకుండా, నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత కాల వ్యవధిలో



పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని, రాబోయే రోజుల్లో వేములవాడ రూపురేఖలు మారబోతున్నాయని చెప్పారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పుల్కం రాజు తెలిపారు. వార్డుల వారీగా ప్రజల నుంచి వస్తున్న వినతులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయిస్తామని మున్సిపల్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనులు జరగాలని సూచించారు. ప్రజలు కూడా తమ వార్డుల్లో జరుగుతున్న పనులను గమనిస్తూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తోటరాజు, కొండ రాజశేఖర్, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

### వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్

### ఐకెపి కొనుగోలు సెంటర్లను సందర్శించిన పట్టణ బిజెపి నాయకులు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



రైతును రాజు చేద్దాం అని మాటల్లో చెప్పడమే తప్ప రైతుల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదని పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మండిపడ్డారు వేములవాడ పట్టణంలోని ఐకెపి కొనుగోలు సెంటర్లను పట్టణ బిజెపి నాయకులతో కలిసి సందర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు కూడా రైస్ మిల్లుల సందర్శన అని లారీలు రెడీ పెట్టినమని పేపర్ ప్రకటనలు ప్రెస్ ప్రకటనలు ఇచ్చిన అధికారులకు గత 15 రోజుల నుంచి ఇక్కడ రైతులు వడ్లు ఆరబోసుకుంటూ ఎదురుచూస్తున్నది కనిపించట్లేద అని ప్రశ్నించారు. వెంటనే ఇక్కడ ఉన్న వడ్లకు సరిపడా లారీలను కూలీలను ఏర్పాటు చేసి లోడింగ్ చేపించాలని, ఒక్కొక్క రైస్ మిల్ వద్ద అన్ లోడింగ్ లో ఉన్న లారీలను అన్లోడ్ చేపించి రైతులకు మేలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకులు రేగుల మల్లికార్జున్ , రేగుల శ్రీకాంత్, అన్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# భీమన్న సేవలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవస్థానం శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన, వందన గౌడ్, బండి అపర్ణ,వచన్ కుమార్ రెడ్డి, గోగుల సరిత, ప్రేమలత, అగర్వాల్




ఉన్నారు. ఆల యానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండిఉలు స్వస్తి స్వాగతం పలికారు. అనంతరం స్వా మివారి మండపంలో వేద ఆశీర్వచనం అం దజేశారు. ఈ సందర్భంగా ఆలయ డిఈఓ భాస్కర్ శర్మ లడ్డూ ప్రసాదం అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటోకాల్ ఏఈఓ జి.అశోక్, ఆలయ పర్యవే క్షకులు శ్రీనివాస శర్మ, వి.వెంకట ప్రసాద్, ఆలయ ఉద్యోగులు, వేద పండి తులున్నారు.

# బండపల్లిలో చెరువు తూముకు మరమ్మత్తులు

**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఊర చెరువు తూముకు నీటిపారుదల శాఖ అధికారులు శుక్రవారం మరమ్మత్తులు చేపట్టారు, ఊర చెరువు తూము లీకేజీ కావడంతో సమస్యను గ్రామ సర్పంచి కటకం మల్లేశం నీటిపారుదల అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగా నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బందితో కలిసి మరమ్మత్తులు చేపట్టారు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితం అధికారులు ఊర చెరువును సందర్శించారు, చెరువు సమస్యలను సర్పంచి మల్లేశం నీటిపారుదల శాఖ అధికార దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే అధికారులు తూముకు మరమ్మత్తులు చేపట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



# మర్రిగడ్డ లో వాహనాల తనిఖీ

**చందుర్తి / ప్రభాతవార్త**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చందుర్తి సీఐ, రవీందర్ ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు, మద్యం తాగి వాహనాల నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు,ఈ సందర్భంగా వాహనాల కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు, ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు పద్యం సేవించరాదన్నారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు,




# వేములవాడ వార్త

# పేదల కలల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.కోనరావుపేట మండలం అజ్మీరాతండా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోనరావుపేటలో పుస్తకప్రదర్శన



**ప్రభాతవార్త కోనరావుపేట:**

కోనరావుపేట మండలకేంద్రంలోని గ్రంథాలయంలో విద్యా వారోత్సవాల్లో బాగంగా శుక్రవారంపుస్తకప్రదర్శన నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా విద్యావారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో బాగంగా కోనరావుపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను పలువురు అధికారులు, పాఠకులు తిలకించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఆకునూరి కవిత, బాగా రెడ్డి, ధర్మయ్యా, శైలజ ప్రవళిక ,సంధ్య, అనిల్, దిలీప్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని బిజెపి చందుర్తి మండలం అధ్యక్షులు మోకీలే విజేందర్ అన్నారు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బిజెపి నాయకులు సందర్శించారు, ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిరక్ష్యంల్ల వహిస్తుందన్నారు.10 రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు చేయకుండా కొనుగోలు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్లాడి రమేష్ నాయకులు హనుమయ్య చారి, గంగాధర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# రాబోయే రోజుల్లో మాదిగ శక్తిని చూపెడుతాం

అణిచివేయాలని చూస్తే అంతుచూస్తాం

మాదిగ మహాశక్తి కోర్‌కమిటి సభ్యుడు అసంపల్లి శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో 70లక్షల మంది మాదిగలు ఉన్నా రాజకీయంగా అణగ దొక్కుతున్నారని, రాజకీయ అవకాశం కల్పించిన పార్టీనే ఆదరిస్తామని రాబోయే రోజుల్లో మాదిగల శక్తిని చూపెడతామని మాదిగ మహాశక్తి కోర్ కమిటి సభ్యుడు అసంపెల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కో నియోజకవర్గంలో సుమారు 50వేల మంది ఓటర్లుగా మాదిగలు ఉన్నా రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని ఆయన వాపోయారు. ఎంపీటీసీ సర్పంచ్‌లుగా టికెట్ ఇవ్వడం లేదని, జెడ్పీటీసీలుగా ఏ పార్టీ గుర్తించడం లేదన్నారు. ఇక ఎంపీ, ఎమ్మెల్యేల పరిస్తితి చూస్తే దేశ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు కూడా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తీరని అన్యాయం మాదిగలకు జరుగుతోందన్నారు.రాష్ట్రంలో మూడు ఎంపీ స్థానాలు ఉంటే మూడింటిలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే స్థానాల్లో కూడా తీరని అన్యాయం చేసిండ్లని ఎమ్మెల్సీ స్థానం ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. 70లక్షల మంది మాదిగల రిప్రజంటేషన్ పార్లమెంట్‌లో అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇంతటి జనాబా కల్గిన మాదిగల ఓట్లతోనే కదా గెలిచిందని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో మాదిగలను చైతన్యం చేయడానికి మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఏ పార్టీ మదిగలను గుర్తిస్తదో పార్టీలకు అతీతంగా ఉండి పార్టీకి మద్దతు ఇస్తామని, ఏ పార్టీ మాదిగలకు టికెట్ ఇస్తదో అ పార్టీకి ఓటు వేసి మా అభ్యర్తిని గెలిపించుకుంటమని తెలిపారు. మాదిగలను గుర్తించి గౌరవప్రదమైన పదవిలో పెడుతదో ఆపార్టీ పక్షాన నిలబడటానికి రెడీగా ఉన్నట్లు ఆయన చెప్పారు. మాదిగలను ఏ పార్టీ అణగదొక్కాలని చూస్తుందో ఆ పార్టీ అంతు చూస్తమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మాదిగ మహాశక్తి అనే సంస్థను మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో ఓట్లు మావి అయితే సీట్లు ఎట్లా మీవి అయితయని అని ప్రశ్నిస్తూ 15నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు మాదిగలను సమీకరిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో మాదిగల మహాశక్తి ఆత్మీయ సమ్మెళనం పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఈ నెల 17న ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, రామగుండం మున్సిపల్ చైర్మన్ మహంకాళి స్వామితో పాటు తదితరులు హజరవుతున్నట్లు చెప్పారు. పార్లమెంట్ స్థాయిలో ఉన్న పెద్దపల్లి, ధర్మపురి, మంథని, చెన్నూరు, మంచిర్యాల, బెల్లంపల్లి, పరిధిలోని మాదిగలను ఏకం చేసి సముచిత న్యాయం జరిగేలా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంథని పరిధిలోని మాదగలు ఈ ఆత్మీయ సమావేశాని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు అసం తిరుపతి, బత్తుల శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత

ముత్తారం, మే 15, ప్రభాతవార్త:




ముత్తారం మండలం బత్తుపల్లి గ్రామానికి చెందిన తాటి చందు తన వ్యక్తిగత పని నిమిత్తం శుక్రవారం ముత్తారం వస్తుండగా రోడ్డుపై ఒక మొబైల్ ఫోన్ దొరికింది. దీంతో చందు వెంటనే ఆ ఫోన్ ముత్తారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్.ఐ ఎన్.రవి కుమార్‌కు అప్పగించారు. ఎసఐ ఎన్.రవికుమార్ ఆ మొబైల్ కేశనపల్లి గ్రామానికి చెందిన మాకోటి సతీష్‌దిగా గుర్తించారు. అనంతరం మాకోటి సతీష్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అతని మొబైల్ ఫోన్‌ను అప్పగించారు. నిజాయితీగా మొబైల్ ఫోన్‌ను పోలీసులకు అప్పగించిన తాటి చందును ఎస్.ఐ ఎన్.రవికుమార్ అభినందించారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ముత్తారం, మే 15, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ పరిధిలోని అడవిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కందకాలు తవ్వుతున్న కూలీలకు సర్పంచ్ మెంగని సమత తిరుపతి శుక్రవారం ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు వారికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందజేసినట్లు తెలిపారు. కూలీలు ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, చేనవేన సాయి కుమార్, యారా సునిత రాజిరెడ్డి, బండారి రవీందర్, ఏఎనఎం కళావతి, ఆశ వర్కర్ జ్యోత్స్న, ఉపాధి హామీ కూలీలు, మేట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం పేరుతో గందరగోళం సృష్టించే వారిపై చర్యలు తీసుకోవాలి

సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడితో

తమకు ఎలాంటి సంబంధం లేదు: టీయూఎఫ్

మంథని ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) పేరుతో కొందరు వ్యక్తులు గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు దాసరి రామస్వామిలు ప్రకటనలో పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాష్ట్ర అధ్యక్షుడు చీమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహిస్తోందని అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించామని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నిర్మించాలని కోరారు. తాము శాంతియుతంగా పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను, మహిళ నాయకురాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరంకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫోరం పేరుతో కొన్ని సంఘాలు ఏర్పాటు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

రామగిరి ప్రభాతవార్త:



కాళేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు, మాజీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం సత్యం గత రెండు రోజులుగా జ్వరంతో అనారోగ్యానికి గురై బాధపడుతుండగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో డిసిసి కార్యదర్శి బుద్దార్తి బుచ్చన్న పటేల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్యపటేల్, మాజీ జెడ్పి టిసి గంట వెంకటరమణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సిద్ధం మురళి కృష్ణ, అవినాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సాగులో ఉన్న రైతులకు అన్యాయం జరగదు

సర్వేకు సహకరించండి

ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి

ఇన్నేళ్లుగా కాస్తులో ఉన్న మా భూములు లాక్కోవద్దు రైతుల ఆందోళన

ముత్తారం, ప్రభాతవార్త:



రైతుల పట్టా భూములను లాక్కోబోమని, అందరూ సర్వేకు సహకరించాలని ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి కోరారు. శుక్రవారం ముత్తారం మండలంలోని దరియాపూర్ గ్రామపంచాయతీ శివారు పరిధిలో గల 144, 245 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు భూ సర్వే చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని అధికారుల సర్వేను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ తాము గత 40 ఏళ్లుగా ఈ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, 144, 145 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇన్నేళ్లుగా కాస్తులో ఉన్న తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిపై సమగ్ర సర్వే జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి రైతులతో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే ఈ సర్వే నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి వివరణ ఇస్తూ ప్రభుత్వ భూమి ఎంత ఉందో గుర్తించేందుకే ప్రాథమికంగా సర్వే చేపట్టామని, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు.

## బాలికల కళాశాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం

మైదానాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త :

తమది చేతల ప్రభుత్వం అని ఒకసారి మాట ఇస్తే దాన్ని కచ్చితంగా నిలబెట్టుకుని తీరుతామని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా జరిగిన కార్యక్రమంలో చైర్మన్ కళాశాల మైదాన అభివృద్ధికి మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ తో కలిసి కళాశాల మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడం వల్ల ఆటలకు అనుకూలంగా లేదని, తాను మైదానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి గ్రావెల్ నింపి ఆటలకు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన నిధులను అంచనా వేయాల్సిందిగా మున్సిపల్ ఏ ఈ మోనికను ఆదేశించారు. కొద్దిరోజుల్లోనే మైదానంలో పెరిగిన తుమ్మలు , పిచ్చి మొక్కలను తొలగించి అనంతరం గ్రావెల్ నింపుతామన్నారు. మైదానం అభివృద్ధి చేసిన అనంతరం మళ్లీ తానే వచ్చి ప్రారంభిస్తామన్నారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు పెంటరి రాజు, మారుపాక నిహారిక, జంబోజు సమ్మయ్య ఉన్నారు.



# వైభవంగా ముగిసిన బాల గురువప్ప స్వామి బ్రహ్మోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని బెస్తపల్లెలో నాగుల కుటుంబ సపరివారం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బాల గురువప్ప స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు బిల్వపత్ర ధ్వజారోహణ, గణపతి పూజ, గౌరీ పూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. అనంతరం ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, మండపారాధనలు నిర్వహించారు. శుక్రవారం చివరి రోజు దేవతాహ్వానం, మండప ఆరాధన, పూర్ణాహుతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా



నాగుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. కార్యక్రమంలో సమస్త నాగుల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు, సేవలందించారు.

# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
ధర్మపురి, ప్రభాతవార్త:



బక్రీద్ పండగను శాంతియుతంగా జరుపుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ఎవరు నమ్మకూడదని, నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ధర్మపురి మండలంలోని రాయపట్నం చెక్ పోస్ట్ ను శుక్రవారం పోలీస్ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. చెక్ పోస్ట్ వద్ద భద్రత ఏర్పాట్లు, వాహనాల తనిఖీలు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అనుమానస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అక్రమ రవాణా జరగకుండా అప్రమత్తంగా పోలీస్ అధికారులను ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విధి నిర్వహణలో పోలీసులకు ప్రజలు సైతం సహకరిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్పీ వెంట జగిత్యాల అదనపు ఎస్పీ చేతన్ నితిన్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ మహేష్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కడారి తిరుపతి

పెగడపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లుగా మండలంలోని వెంగలాయిపేట గ్రామానికి చెందిన కడారి తిరుపతి నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా పార్టీ మండల అధ్యక్షునిగా నియామకమైన కడారి తిరుపతిని మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు నందయ్య నాపై నమ్మకం తో పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ కల్వర్టుపై ప్రయాణమేల..

-కూలిన కల్వర్టు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు
పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రం నుండి ఏడు మోటలపల్లె గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న వాగు పైపు లైన్ కల్వర్టు కూలిపోయింది. లో లెవెల్ వంతెన ఉండ డంతో వర్షాకాలంలో ఈ కల్వ ర్టు పైనుండి నీటి ప్రవా హంతో కల్వర్టు దెబ్బతిన్నది. గత కొన్ని రోజుల క్రితం కల్వ ర్టుకూలి గోయి ఏర్పడడంతో రాకపోకలకు ఏడుమోటల పల్లె గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ కల్వర్టుపై ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. త్వరగా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని ఏడు మో పల్లెగ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన

ధర్మపురి, ప్రభాతవార్త:



మాస శివరాత్రి పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారికి మహా లింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు శివుడికి రుద్ర నమకం చమకం, మన్యు సూక్తం, లక్ష్మీ సూక్తం, పురుష సూక్తం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కోఆప్షన్ సభ్యులుగా నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన ఇట్టి సమావేశాన్ని నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న తో పాటు కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశం అనంతరం స్పెషల్ నాలెడ్జ్ కోటాలో ఇరువురు కో ఆప్షన్ సభ్యులను, మైనార్టీ కోటాలో మరో ఇరువురు సభ్యులను మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా కోటాలో ఆకెట్టి మమత, జనరల్ కోటాలో గరిగె అరుణ, మైనార్టీ మహిళా కోటాలో మహమ్మద్ నఫీజ్ సుల్తానా, మైనార్టీ జనరల్ కోటాలో షౌకత్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి తో పాటు అధికారులు, కౌన్సిలర్లు ఎన్నికైన కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

ధర్మపురి, ప్రభాతవార్త:
ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కోఆప్షన్ సభ్యులుగా నలుగురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షతన ఇట్టి సమావేశాన్ని నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న తో పాటు కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశం అనంతరం స్పెషల్ నాలెడ్జ్ కోటాలో ఇరువురు కో ఆప్షన్ సభ్యులను, మైనార్టీ కోటాలో మరో ఇరువురు సభ్యులను మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా కోటాలో ఆకెట్టి మమత, జనరల్ కోటాలో గరిగె అరుణ, మైనార్టీ మహిళా కోటాలో మహమ్మద్ నఫీజ్ సుల్తానా, మైనార్టీ జనరల్ కోటాలో షౌకత్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి తో పాటు అధికారులు, కౌన్సిలర్లు ఎన్నికైన కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నగునూరి నర్సగౌడ్

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నగునూరి నర్సగౌడ్ కు మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా పార్టీ నాయకత్వానికి నగునూరి నర్సగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పార్టీ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తానన్నారు.

## ఆవులను గోశాలకు తరలించిన అధికారులు.

ధర్మపురి, ప్రభాతవార్త:
ధర్మపురి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రతిరోజు తిరుగుతున్న ఆవులను ధర్మపురి పోలీస్, మున్సిపల్ అధికారులు శుక్రవారం తాటిపల్లి లోని గోశాలకు తరలించారు. పట్టణంలోని ప్రధాన రోడ్లపై ఆవులు తిరుగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులతోపాటు ప్రమాదాలకు గురవుతున్నారు. దాంతో మున్సిపల్, పోలీస్ అధికారులు పలుమార్లు ఆవుల యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ యధావిధిగా పశువులు రోడ్లపై తిరుగుతుండటంతో సదరు అధికారులు. మూడు ఆవులను వాహనాల్లో సురక్షితంగా తాటిపెల్లి గోశాలకు తరలించారు. ఇకనుండి రోడ్లపై పశువులు కనిపిస్తే వాటిని గోశాలలకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఐ మహేష్ కోరారు.



# మక్కల కొనుగోళ్లలో.. జాప్యం సరైంది కాదు..

**●అధికారులపై కలెక్టర్ ఆగ్రహం..**

**●10రోజులుగా పడుతున్న కష్టాలను**

**కలెక్టర్‌కు మొర పెట్టుకున్న రైతులు**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టించి పండించిన మక్కజొన్న పంటను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువస్తే.. 10రోజులుగా పట్టించుకున్న పాపాన పోలేదని సర్కారు వరి పంట తగ్గించాలని ఆరుతడి పంట వేయాలని చెప్పడం బాగానే ఉంది. తక్కువ సమయంలో పండే మక్కజొన్న పంట పండించి మార్కెట్‌కు వస్తే.. గన్ని సంచులు లేవు.. హామాలీల సంఖ్య తగినంతగా లేదు.. లోడింగ్ చేసే దిక్కులేదు.. కన్నెత్తి చూసిన అధికారులు లేరు.. అంటూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రాకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో రైతులు శుక్రవారం మొరపెట్టుకున్న సంఘటన ఆమె మనస్సును కలిచివేసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఈ రబీ సీజన్‌లో పండిన మక్కజొన్న పంటను రైతులు అమ్ముకోవడానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో 10రోజుల క్రితం మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ ఐదు మండలాలకు చెందిన రైతులు ఈ మార్కెట్‌లో అమ్ముకునే సదుపాయం కల్పించారు. 10రోజులుగా ఇంత వరకు మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది.. కేవలం 25వేల బస్తాలు మాత్రమేనని రైతులు కలెక్టర్ చిత్రమిశ్రాకు వివరించారు. ఇంక సుమారు 50వేల బస్తాల మక్కజొన్నలు ఎండలో ఎండిపోతున్నాయని అనేక ఇబ్బందులకు గురవుతున్నామని జిల్లా కలెక్టర్‌కు వారు విన్నవించుకున్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా మార్కెట్ యార్డులోని మక్కజొన్న కుప్పలను ఆ సమీపాన ఉన్న గోదాంలను ఆమె సందర్శించారు. ఆమె వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ షహబుద్దిన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, ఆర్డీవో రమేష్ బాబు, ఎమ్మార్వో వెంకట్ రెడ్డి, స్థానిక పట్టణ సిఐ రామకృష్ణగౌడ్ ఉన్నారు. కలెక్టర్ స్పందిస్తూ హామాలీల సంఖ్య పెంచాలని, 200-300మంది హామాలీలు విధులకు హాజరైతే కానీ, సంచులు నింపడం, కాంటాలు వేయడం, లోడింగ్, అన్‌లోడింగ్ చేయడం సాధ్యమవుతుందని రోజుకు 50-60 మంది వస్తే పనులు జరగవని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం, మార్కెట్ అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో ఆర్డీవో, ఎమ్మార్వోలు సమన్వయంతో కలిసి, సవ్యంగా మక్కలు కొనుగోలు జరిగేవిధంగా చూడాలని కలెక్టర్ చిత్రమిశ్రా అధికారులను ఆదేశించారు. ఎండ వేడిమి వల్ల హామాలీలు ఎక్కువ సంఖ్యలో విధులకు హాజరుకాలేకపోతున్నట్లు కలెక్టర్ విచారణలో వెల్లడైంది. మార్కెట్‌కు హామాలీలు హాజరై విధంగా సమన్వయంతో కృషిచేసి, గన్ని సంచులు అందించి మక్కలు కాంటాలు వేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని కాంటాలు త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఇండ్లకు పంపే విధంగా అధికారులు దగ్గరుండి చర్యలు తీసుకోవాలని, జరుగుతున్న నిర్లక్ష్యం అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు.

**ఐదు మండలాలకు తోడు.. అదనంగా సైదాపూర్ మండలం**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో ఇప్పటికే హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులు పండించిన మక్కజొన్నలను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తుండగా, అదనంగా సైదాపూర్ మండలంలోని రైతుల మక్కలు ఇక్కడనే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించడంతో వెంటనే స్పందించిన జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఇప్పటికే అనేక సమస్యలతో స్థానిక రైతుల మక్కజొన్నలు కొనలేకపోతున్నామని, అనుకున్న అంచనాలకంటే మరో రెండంతల మక్కజొన్నలు మార్కెట్‌కు వస్తున్నాయని, ఇప్పుడే సైదాపూర్ మండల రైతుల మక్కలు కొనాలంటే కష్టంగా మారుతుందని పెద్ద మనస్సుతో సైదాపూర్ మండల కొనుగోళ్ళు వారం రోజులు వాయిదా వేయాలని చైర్మన్ స్వప్న కలెక్టర్‌కు విన్నవించారు. ఈ ప్రాంత రైతుల మక్కలు తూకాలు అయిపోయిన తర్వాత సైదాపూర్ మండల రైతులు మక్కలు ఇక్కడ కొనుగోలు చేస్తామని చైర్మన్ స్వప్న తెల్చిచెప్పారు. జమ్మికుంట మార్కెట్‌లో జరుగుతున్న మక్కల కొనుగోళ్ల జాప్యంపై ఇప్పటికే స్థానిక శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి .రమేష్, హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, స్థానిక సిఐ రామకృష్ణగౌడ్‌లు మార్కెట్‌లో ఎలాంటి గొడవలు జరగకుండా సవ్యంగా కొనుగోలు చేయాలని, వారం రోజులుగా సతమతమవుతున్నారు. ఇప్పటికైన స్థానిక అధికార యంత్రాంగం మార్క్‌ఫెడ్ అధికారులు రైతుల మొర ఆర్థం చేసుకుని కొనుగోళ్ళు వేగవంతం చేస్తారని ఆశిద్దాం.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి రాజా, రెవెన్యూ మార్క్‌ఫెడ్ అధికారులు, మార్కెట్ పాలకవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**●జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**ధర్మపురి,ప్రభాతవార్త:**



వరి కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, తూకం వేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మపురి మండలంలోని జైన, రాజారాం గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలతో పాటు దుబ్బల గూడెం గ్రామంలోని మొక్కజొన్న గోదాం,దమన్నపేట శివార్ లో గల పరమేశ్వర , ధనలక్ష్మి రైస్ మిల్లులను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం తూకంతో పాటు నిల్వ, రవాణా, తదితర ప్రక్రియల్లో ఎలాంటి నిరక్ష్యం చేయకూడదని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పూర్తయిన తదుపరి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైస్ మిల్స్ నిర్వాహకులు హమాలీలను అందుబాటులో ఉంచుకొని, ధాన్యం వచ్చిన వెంటనే వాటిని దింపుకోవాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్,సివిల్ సప్లై డిఎం జితేంద్ర ప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రణాళిక ప్రకారం చదవాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పోటీ పరీక్షల కోసం అభ్యర్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా శాఖ వారోత్స వాల్లో కింద ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. స్టడీ సర్కిల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఎస్సీ స్టడీ సర్కిల్ లో ఐదు నెలల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థి ఒక్కో సబ్జెక్ట్ కు పక్కా ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజూ దినపత్రికలు చదవాలని సూచించారు. దీంతో రాష్ట్ర, దేశ, ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. ఎక్కువ గంటలు చదవాలని, రివిజన్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విధానంలో ఉన్న కోచింగ్ ను వినియోగించుకొని అందరూ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఖాళీగా ఉన్న సీట్లను ప్రభుత్వ నిబంధనల మేరకు భర్తీ చేస్తామని, అభ్యర్థులు సిరిసిల్లలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతు వద్ద ఉన్న చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష భరోసా**

**-సీపీ అంబర్ కిశోర్ ఝూతో కలిసి రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జిల్లాలో సాగు చేసిన ప్రతి రైతు వద్ద ఉన్న చివరి గింజ వరి, మొక్కజొన్న పంటను ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూతో కలిసి ఆయన పెద్దపల్లి మండలం పెద్దకల్వలలోని అన్నపూర్ణ రైస్ మిల్లు, పెద్దబొంకూరులోని రాఘవేంద్ర రైస్ మిల్లులతో పాటు పలు మిల్లులను, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వలు, లిఫ్టింగ్ మరియు మిల్లింగ్ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే ఉద్దేశంతోనే ఈ తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో సుమారు 4 లక్షల నుండి 4.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, ఇప్పటి వరకు 1.6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ. 280 కోట్ల చెల్లింపులు పూర్తి చేశామని వివరించారు. మరో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వివిధ దశల్లో ఉందని, రెండో శనివారం మరియు ఆదివారం సెలవు రోజుల్లో కూడా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేశామని వెల్లడించారు. జిల్లాలో 62 లక్షల గన్నీ సంచులు సిద్ధంగా ఉంచామని, గత వారం వరకు రోజుకు 6 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్న కొనుగోళ్ల ప్రస్తుతం 13 వేల మెట్రిక్ టన్నులకు పెరిగాయని, మే 20 నాటికి 80 శాతం కొనుగోళ్ళ పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేశామని, రైతులు ఆందోళన చెందకుండా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో ఏసిపి జి. కృష్ణ, డీటీ సి.ఎస్ మహేష్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోడింగ్-అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి :కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, రవాణా మరియు మిల్లులలో లోడింగ్-అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సివిల్ సప్లై అధికారులు, ధర్మపురి నియోజకవర్గ స్థాయి అధికారులు మరియు రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, మిల్లుల వద్ద ఎక్కడా వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా చూడాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మిల్లులలో లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనులు నిరంతరాయంగా కొనసాగించేలా మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ఏ చిన్న నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.ఏదైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు, ధర్మపురి నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి ని కలిసిన ద్యావ శ్రీనివాస్ రెడ్డి

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన ద్యావ శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర చారి, మండల నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, అలవాల కోటి, ముద్దసాని శ్రీనివాసరెడ్డి, బండి మల్లేశం, వి శ్రీనివాస్ గౌడ్, కొండ్ర సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి

*మానకొండూర్, ప్రభాతవార్త:*

జిల్లా రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ్ర సూచించారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్




ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి ్ర మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అని తెలిపారు. సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి చేపట్టాలన్నారు.నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జి ఉషారాణి, డాక్టర్ బి రామ్ ప్రసాద్, మండల అధికారి శ్రీనివాస్ రెడ్డి, విస్తరణ అధికారులు హరీష్,శ్రీనివాస్ శ్రీకాంత్, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

## 64 లక్షల విలువ చేసే 128 కేజీల గంజాయి పట్టుకున్న వైరా పోలీసులు

**ఒడిశా నుండి తమిళనాడుకు గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు**

**ఈ అక్రమ రవాణాకు సంబంధించి ముగ్గురు అంతర్రాష్ట్ర నిందుతులు అరెస్టు..**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి**

*వైరా టౌన్ మే 15 (ప్రభాతవార్త)*

శుక్రవారం వైరా ఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద అంజనేయస్వామి దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించేందుకు వెళ్తుండగా, రోడ్డుపక్కన ఐదు గోనె సంచులతో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించారు.వారిని తనిఖీ చేయగా, ఐదు గోనె సంచులలో మొత్తం 60 ప్యాకెట్లలో సుమారు 64 లక్షల రూపాయల విలువ చేసే 128 కిలోల ఎండు గంజాయిని ఒరిస్సా లోని మల్కనగిరి ప్రాంతం నుండి తమిళనాడు కు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు., . గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరుతున్నారు."డ్రగ్స్‌కు దూరంగా ఉండండి – భవిష్యత్తును కాపాడుకోండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఏఓ ఎండి. తాజుద్దీన్ విజ్ఞప్తి

*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి. తాజుద్దీన్ విజ్ఞప్తిచేశారు. శుక్రవారం తల్లాడలో ఎరువుల



దుకాణాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా లైసెన్స్డ్ దుకాణాల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాల ప్యాకెట్‌పై ఉన్న కంపెనీ పేరు వంగడపు పేరు, లాట్ నెంబరు, మొలక శాతం, గడువు తేది, ఉత్పత్తి తేది తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో కొందరు వ్యక్తులు సీల్ తీసి లూజుగా విత్తనాలు విక్రయించే అవకాశం ఉందని, ఇటువంటి లూజ్ విత్తనాలను కొనుగోలు చేయవద్దని కోరారు. రైతులు తమ ప్రాంతానికి, నేల రకానికి వాతావరణ పరిస్థితులకనుకూలమైన వంగడాలను మాత్రమే ఎంచుకోవాలని తెలిపారు. అధిక దిగుబడి పేరుతో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని, సోషల్ మీడియా ప్రచారాలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న యువకుడు

**ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు**

**రూ. 6 లక్షల ఖర్చవుతుందని డాక్టర్ల అంచనా**

**చిల్లిగవ్వ లేదని కుటుంబ సభ్యుల ఆవేదన**

*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం కు చెందిన సంగసాని పార్థు ప్రాణాపాయ స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. వైద్యులు ఆరులక్షల రూపాయలు ఖర్చవుతుందని చెప్పగా తమ చేతిలో చిల్లిగవ్వ కూడా లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తుండగా ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. మిత్రుల సహకారంతో రూ. 30 వేలు ఆర్థిక సహకారం చేశారని, ఖమ్మంలోని యలమర్తి ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతుండగా వారు హైద్రాబాద్‌కు తరలించమని కోరగా తమ వద్ద చిల్లిగవ్వ కూడా లేదని ఇప్పటికే రూ. 50 వేలు ఖర్చయిందని, కుటుంబ సభ్యులు జోడించి వేడుకుంటున్నారు. మెదడులో రక్తం గడ్డ కట్టడం వలన పరిస్థితి విషమించే అవకాశం ఉందని దాతలు తన కుమారుడు పార్థుపై దయ చూపి పెద్ద మనస్సుతో ఫోన్ పే లేదా గూగుల్ పే 83095 15263 కు చేసి ఆదుకోవాలని కోరుకుంటున్నారు.



## మణుగూరు ఓసి 2 లో షావల్ దగ్ధం

*మణుగూరు, ప్రభాత వార్త, మే 15:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మణుగూరు ఓసి 2గని లో ఆకస్మికంగా పనిచేస్తున్న బ్రహ్మపుత్ర షావల్ దగ్ధం మైంది. ఈ ప్రమాదంలో షావల్ ఆపరేటర్ సురక్షి తంగా బయటపడ్డాడు. ప్రమాదం లో దగ్ధమైన షావల్ విలువ సుమారు రూ. 5 కోట్లు ఉండవచ్చని అంచనా. ఈ నెల 14న కూడ ఇదే గనిలో 100టన్నుల డంపర్ దగ్ధం మైనట్లు తెలిసింది. ఈ అగ్ని ప్రమాదాలకు కారణం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదుకు తోడు యంత్రాలలోని హైడ్రాలిక్ ఆయిల్ లీక్ అవ్వడంతో అగ్ని ప్రమాదాలు జరిగి నట్లు పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు.



## జెన్‌కో కాలనీ ఎదురుగా రోడ్డు ప్రమాదం

### యువతికి తీవ్ర గాయాలు.

*పాల్వంచ టౌన్ , మే 15,ప్రభాత వార్త :*



పట్టణంలోని జెన్‌కో కాలనీ ఎదురుగా ఈరోజు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి తీవ్రంగా గాయపడింది.స్థానికుల వివరాల ప్రకారం కాలనీ లోపలి నుంచి ఒక కారు ప్రధాన రోడ్డుపైకి వస్తుండగా, కారు వెనుక బంపర్ స్కూటీపై వెళ్తున్న యువతిని తాకినట్లు తెలిపారు.దీంతో యువతి స్కూటీతో సహా కిందపడిపోయి తీవ్ర గాయాలకు గురైంది.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన యువతిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

## నల్ల మందు,ఎండు గంజాయి పట్టివేత..

### ఇద్దరిపై కేసు నమోదు

*ఖమ్మం రూరల్ , ప్రభాత వార్త*

మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు వద్ద గల కపిల్ భవన్ ఎదురుగా గల నిర్మానుష్య ప్రదేశంలో అక్రమంగా నల్లమందు(ఒపీఎం), గంజాయి వినియోగం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా నల్లమందు,ఎండు



గంజాయి స్వాధీనమైంది.ఎన్ఫోర్స్మెంట్ సిఐ సిహెచ్.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ కు చెందిన రన్వీర్ సింగ్ వద్ద 7.6 గ్రాముల నల్లమందు 4.3 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది.స్పాట్లోనే డ్రగ్ నిర్వహించగా ఓపియం పాజిటివ్ గా నిర్ధారణ అయింది.అనంతరం అక్కడే ఉన్న గుర్రాలపాడు గ్రామానికి చెందిన ఎస్కే. కరీం పాషా అనే వ్యక్తి మత్తులో తులుతూ ఉండగా అతనికి కూడా టెస్ట్ నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది.డ్రగ్స్ సేవించిన ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జమాల్ షరీఫ్, వీరబాబు,ప్రసన్నకుమార్, సాయిరాం,రాజు తదితరులు పాల్గొన్నారు.ఏదైనా మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 నెంబర్ కు సమాచారం అందించాలని సీఐ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్ట్ పందిరి వెంకటరెడ్డికి పరామర్శ...

*కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పందిరి వెంకటరెడ్డిని బీజేపీ నాయకులు శుక్రవారం పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా..బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల వెంకటరెడ్డి కాలుకు శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగావెంకటరెడ్డి ని కలసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. వారు త్వరగా కోలుకొని, వారి వృత్తిలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు మంద నవ్య, బద్దం వెంకట్ రెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, గుండా విజయ్ పాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# లైబ్రరీలు విజ్ఞాన బండాగారాలు.....

## ఎంఈఓ హేమలత, లైబ్రేరియన్ కనకలక్ష్మి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

లైబ్రరీ విజ్ఞాన బండాగారాలు అని జమ్మికుంట ఎంఈఓ హేమలత, లైబ్రేరియన్ కనకలక్ష్మీ ్మ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎడ్యుకేషన్ వీక్ 11 నుండి 17 వరకు జరిగే కార్యక్రమంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని లైబ్రరీలో లైబ్రరీ డే నిర్వహించారు. లైబ్రరీ డే సందర్భంగా ఎంఈఓ హేమలత, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై



స్కూల్ హెచ్ఎం సురేష్ బాబు లైబ్రరీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైబ్రరీలో చాలా రకాల పుస్తకాలు ఉన్నాయని విద్యార్థులు ఈ లైబ్రరీని వినియోగించుకోవడం వల్ల వారికి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ లైబ్రరీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. అక్కడ ఉన్న ఉద్యోగ అవకాశం కోసం చదివే పిల్లలకు మోటివేషన్ చేశారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక బుక్కు కొనుక్కో అని నార్ల వారు చెప్పినట్టు పుస్తకాన్ని నమ్ముకుంటే భవిష్యత్తులో వారు మంచిగా స్థిరపడతారని తెలిపారు. లైబ్రేరియన్ కనకలక్ష్మీ ్మ మాట్లాడుతూ పుస్తకాలు చదివినవాడు చరిత్రను సృష్టిస్తాడని పుస్తకాలు చదవని వాడు వినేవాడు గానే ఉండిపోతాడని అన్నారు. కాబట్టి పుస్తక పఠనం అనేది చాలా ముఖ్యమని జీవితంలో అంచలంచెలుగా పైకి ఎదగడానికి పుస్తక పఠనం చాలా దోహదం చేస్తుందని ఆమె తెలిపారు. ఈ లైబ్రరీలో చదివి చాలామంది గొప్ప గొప్ప వ్యక్తులుగా మారారని చాలామంది టీచర్లుగా మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ఈ లైబ్రరీని వినియోగించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం

**కరీంనగర్ లో ఈనెల 30 న రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సమర భేరి**

**.రైతు సంఘాల ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.**

మానకొండూర్, ప్రభాత వార్త:

రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అన్నధాతలను నిరక్ష ్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై పోరాటమే లక్ష ్యంగా ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ నిరక్ష ్య వైఖరిని నిరసిస్తూ డిమాండ్ల సాధనకు రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 30 న కరీంనగర్ వేదికగా భారీ ఎత్తున నిర్వహించే రైతు మహాగర్జన సమరభేరి సభకు మద్దతు కోరుతూ శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ నాయకుల తో మండల కేంద్రంలో సమావేశం జరిపి మహాగర్జనకు సభకు ఆహ్వానిస్తూ పోలాడి రామారావు నాయకుల తో కలిసి ఆహ్వాన పత్రికలను అందజేయగా అందుకు వారు సానుకూలంగా స్పందించి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించి రామారావు తో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం పోలాడి రామారావు, తాళ్ళ పల్లి శేఖర్ గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రం లో వరి, మొక్కజొన్న కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. 500బోనస్ చెల్లింపులో అనేక కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలలో అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో మిల్లర్లు, కింది స్థాయి సిబ్బంది కుమ్మక్కై తేమ, తాలు పేరుతో క్వింటాల్ కు ఆరు కిలోల నుండి 8 కిలోల వరకు కోత విధిస్తూ రైతులను నిలువుగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ గ్రేడ్ దాన్యాన్ని కామన్ గ్రేడ్ క్రింద జమ కడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులు దాన్యాన్ని ఎండ బెట్టే క్రమంలో తీవ్రమైన ఎండల తో రైతులు మృత్యువాత పడటం కలచివేసిందన్నారు. పెట్టు బడి సాయం క్రింద అందించాల్సి న రైతు భరోసా నిధుల విడుదలలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పోలాడి రామారావు ధ్వజమెత్తారు. యాసంగి సీజన్ ముగిసినా నేటికీ రైతుల ఖాతాలో పూర్తిగా నిధులు జమ కాకపోవడం ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. కొనుగోలు కేంద్రాలలో లారీలు, హమాళీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. అన్ని పంటలకు బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకతీతంగా రైతాంగ సమస్యలపై పోరాటమే లక్ష ్యంగా ఈ నెల 30 న కరీంనగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుమారు రెండు లక్షల మంది తో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .తమ పోరాటానికి మద్దతుగా మహాగర్జన సమర భేరి సభకు పెద్ద ఎత్తున రైతుల తో కలిసి తరలి వస్తామని ఆయా పార్టీల నాయకులు ప్రకటించడం పట్ల ప్రజా సంఘాల తరపున పోలాడి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు, మానకొండూర్ మండల బీ. ఆర్. ఎస్ అధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, జిల్లా రైతు ప్రజా సంఘాల నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, దేవ సతీష్ రెడ్డి, పంజాల శ్రీనివాస్, కసిరెడ్డి రాజేందర్ రెడ్డి, గోపు ఈశ్వర్ రెడ్డి, పిట్టల మధు, గంగుల రవి, బాకారపు రాములు, నెల్లి శంకర్ ముదిరాజ్, సర్పంచులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తాళ్ళపల్లి సంపత్, పారునంది కిషన్, మోటం సమ్మయ్య, అనిల్ కుమార్, బండారు శ్రీనివాస్ల తో పాటు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



# పెన్షన్ లైవ్ అతెంటికేషన్ చేయించుకోవాలి.....

## మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా తీసుకున్న పెన్షన్ అతెంటికేషన్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినట్లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుంచి వచ్చే నెల 15వ తారీకు వరకు 30 రోజుల గడువులో లబ్ధిదారులు అయినటువంటి వృద్యాప పింఛను, వికలాంగుల పెన్షన్, వితంతు పెన్షన్, చేనేత పెన్షన్, కల్లుగీత కార్మికుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్ , ఇతరత్ర పెన్షన్లకు సంబంధించినటువంటి లబ్ధిదారులు తమ యొక్క ఆధార్ కార్డును తీసుకొని మీ వార్డ్ ఆఫీసర్లను కలిసినట్లైతే వారు తమ మొబైల్ లో



లైవ్ అతెంటికేషన్ వాళ్ల ఫేస్ అతెంటికేషన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మీ వార్డులలో అందుబాటులో ఉన్నటువంటి వార్డ్ ఆఫీసర్లు మీకు నమోదు చేస్తారన్నారు. అందరికీ ఆ వార్డ్ యొక్క ఒక స్థలంలో మీరందరూ వచ్చి సర్వేను చేయించుకోవాలని ఆయన అన్నారు. రాబోయే రోజులలో ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ లు సక్రమంగా అందించడానికి వీలు కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పెన్షన్ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హుజురాబాద్ లో అంబుజా గ్యాస్ ఏజన్సీస్ వార్షికోత్సవ వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని అంబుజా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీస్ 37వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్యాస్ ఏజెన్సీస్ అధినేత పివి మదన్ మోహన్ కేక్ కట్ చేసి, పలువురు కస్టమర్లను, ఉద్యోగస్తులను, కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐఓసియల్ అధికారులు అమూల్యమైన సలహాలు, పొందుపరచిన మార్గదర్శకాలను అమలు చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. కాగా ఈ సందర్భంగా సీనియర్ కస్టమర్లైన న్యాయవాది భగవాన్ రెడ్డి, విజయ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగి ఎండి. మక్బూల్ హుస్సేన్, ఇందుర్తి నరేష్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కంప్యూటర్ సిబ్బంది పవన్, శరత్, భరత్, భరత్ రెడ్డి, గోదాం కీపర్ ప్రభు, సిబ్బంది సురేష్, కమలాకర్, చిరంజీవి, అనిల్, సాగర్, నర్సయ్య, దామోదర్, సింగాపురం సురేశ్, రాంబాబు, ప్రభత్ లు పాల్గొన్నారు.

# పెద్ద పాపయ్యపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ కె. మదన్ మోహన్ రెడ్డి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



కల్పించారు. నిరంతరం ఒకే పంట వేయడం వల్ల నేలలో పోషకాలు తగ్గిపోతాయని, పంట మార్పిడి విధానం ద్వారా నేల సారవంతాన్ని పెంచవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. మార్కెట్ అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. యూరియా, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సర్పంచ్ కత్తుల రాజు కోరారు. రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని మండల వ్యవసాయ అధికారి భూంరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నిఖిల్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చదువుకోవాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

పదో తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిన్ తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సైదాపూర్ ఎస్ఐ కొప్పుల స్వాతి కోరారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరపత్రం ను ఎస్ఐ స్వాతి చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు సైదాపూర్ కళాశాలలో చేరాలని, ఇంటర్మీడియట్ విద్య ప్రాముఖ్యత అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల విశిష్టతలను వివరించి, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. తదనంతరం అధ్యాపకులు టెన్త్ పాస్ అయిన విద్యార్థుల ఇంటికి డోరు టు డోరు తిరిగి కాన్వాసింగ్ చేసి కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. అలాగే లైబ్రరీ డే సెలెబ్రేషన్స్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ కుమార్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎన్ఎస్ఎస్ పీవో రాజశేఖర్, స్టూడెంట్ కౌన్సిలర్ వినయ్, భాస్కర్, రాజేశం, నరహరి, అనిత, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యతని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్త్రీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు .ముఖ్య అతిథిగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్ లు హాజరయ్యారు. పిల్లల రక్షణ.. సమాజం బాధ్యత.. టోల్ ఫ్రీ నంబర్లతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కిశోర బాలికలకు శిక్షణ ఇచ్చేందుకు కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, బాల్య వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ ఉండవద్దని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి ,బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ వినియోగించుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. మగ, ఆడపిల్లల ఇద్దరం సమానమని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. ఆరు ఏండ్లలోపు పిల్లలు చేర్పించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల బాలికలకు అవగాహన కల్పించాలని, చదువుతోనే సామాజిక. ఆర్థిక



మార్పు సాధ్యమని తెలిపారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 18 ఏండ్ల లోపు బాల, బాలికలను కమిటీలు సంరక్షించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. జిల్లాలో 100కు పైగా అంగన్వాడీ ల భవనాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. బాల్య వివాహాలు నిరోధానికి ప్రభుత్వ అనేక పథకాలు అమలు చేస్తుందని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని, గ్రామాల్లో పిల్లల స్కూల్స్ నుంచి డ్రాప్ ఔట్ కావద్దని తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని తెలిపారు. అనాథలకు ప్రభుత్వం ప్రతి నెలా మిషన్ వాత్సల్య కింద ప్రతి నెలా రూ.4000 సహాయం అందిస్తుందని, జిల్లాలో 117 మంది పిల్లలకు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఇంకా ఎవరైనా ఉంటే తమ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను దత్తత కూడా చట్ట ప్రకారం తీసుకోవాలని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారులతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులకు విముక్తి కల్పించామని తెలిపారు. షి టీమ్ లు ఏర్పాటు చేసి.. మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, వందన, ప్రేమలత మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపా, రాములు నాయక్, రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

విద్యార్థులందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యా వారోత్సవాల కింద రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై హాజరయ్యారు. లైబ్రరీ లో చదివి ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. పాఠశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పుస్తక ప్రదర్శన, మానసిక ఉల్లాసానికి అందుబాటులో ఉంచిన వివిధ ఆటల పరికరాలను పరిశీలించి, విద్యార్థులు ఈ పుస్తకాలు, ఆటల పరికరాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చాలా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లైబ్రరీ అనేది చదువుకునేందుకు మంచి అవకాశమని, మిగతా వారితో పోటీ పడే స్ఫూర్తి పొందుతారని పేర్కొన్నారు. తాను కూడా లైబ్రరీలో చదివానని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులు వార్త పత్రికలు చదవాలని సూచించారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని వివరించారు. సమయం చాలా విలువైందని, సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ లక్ష్య సాధన పై దృష్టి సారించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, ప్రతి సబ్జెక్ట్ కు నిర్ణీత గడువు పెట్టుకొని చదవాలని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. స్కూల్ వెళ్ళే విద్యార్థులు లైబ్రరీకి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. వచ్చే వారం యూత్ అండ్ పర్యాటక శాఖ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రత్యేక



వాకథాన్, జాబ్ మేళా నిర్వహించ నున్నామని వెల్లడించారు. యువత పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు.కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో పరిశీలజిల్లా కేంద్ర గ్రంథాలయంలో టాస్క్ ఆద్వర్యంలో కొనసాగుతున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారు? ఏ ఏ అంశాలు నేర్చుకుంటున్నారో ఆరా తీశారు. తరగతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కృషితో గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో తీసుకు వెళుతున్నామని తెలిపారు. గ్రంథాలయంలో చదువుకొని దాదాపు 150 మంది వరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. చాలా గ్రామాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేసి గ్రామీణ పాఠకులకు గ్రంథాలయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రములో ఉన్న ఒగ్గు నర్సయ్య పెట్రోల్ బంకు పరిధిలో ఉచిత నీటి శుద్ధి ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించారు.పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా త్రాగు నీరు అందించడానికి ప్లాంట్ ఏర్పాటు చేశామని యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లె సర్పంచ్ నవీన్ రెడ్డి,జంగంరెడ్డిపల్లి సర్పంచ్ సునీత తిరుపతి,గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్,ఉప సర్పంచ్ లక్ష్మణ్ తో పాటు నాయకులు పత్రి అంజయ్య,మ్యాక శ్రీనివాస్,బైరి శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండలఅధ్యక్షులు గా సురేష్

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు లచ్చులు శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జవ్వాజి సురేష్ గౌడ్కు మండల అధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జవ్వాజి సురేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి,క్రమశిక్షణతో బాధ్యతలను నిర్వర్తిస్తూ గౌడసంఘం అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు.సంఘం నాయకులు,సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు

## హమాలీల సంఖ్య పెంచి, ధాన్యం అన్ లోడింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించి, లారీల ద్వారా సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో నిల్వ చేయడానికి తరలించిన ధాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయడానికి హమాలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా హమాలీల కోసం త్రాగునీరు, భోజనం, తదితర సదుపాయాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని లారీలు వచ్చాయి, ఎన్ని లారీల ధాన్యం అన్ లోడ్ చేశారు అనే వివరాలను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్ లోడింగ్ చేయాలని సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు

## గౌడ సంఘం మండల అధ్యక్షులుగా నర్సయ్య గౌడ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షులుగా గైని నర్సయ్య గౌడ్ శుక్రవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షులు లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారు.అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు



## మున్నూరు కాపు కౌన్సిలర్లకు ఆత్మీయ సమ్మేళనం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొందిన మున్నూరు కాపు సభ్యులను పట్టణ అధ్యక్షుడు అగ్గి రాములు శుక్రవారం ఘనంగా సన్మానించారు . ఎర్రం వెంకటరాజం, కల్లూరి రేణుక, ఆకుల స్వప్న, బత్తుల రమేష్, సాగల హరి ప్రసాద్, కోఆప్షన్ సభ్యుడిగా ఎన్నికైన నంది శంకర్ లను మున్నూరు కాపు కళ్యాణమండపంలో శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవ చేసి మున్నూరు కాపు సమాజానికి మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య , మహేష్, 108 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్, పట్టణంలోని సంఘ సభ్యులు తోట లక్ష్మణ్, చొక్కి శ్రీనివాస్,దుమాల రవి, ఎరుకల ప్రకాశ్,బల్యాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా ఆందోళనలకు బీఎంఎస్ పిలుపు

కోల్ ఇండియా నిరక్ష్య వైఖరిపై కార్మికుల్లో ఆగ్రహం

సింగరేణికి రావాల్సిన బొగ్గు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల 12వ వేజ్ బోర్డు జేబీసీసీఐ12 కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ నాయకులు ప్రకటించారు. గోదావరిఖనిలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల 11వ వేతన ఒప్పందం గడువు జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో, జూలై 1 నుంచి అమలులోకి రావాల్సిన కొత్త వేతన ఒప్పందానికి సంబంధించి ఇప్పటివరకు కోల్ ఇండియా యాజమాన్యం జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు కోసం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందన్నారు. యాజమాన్యం నిరక్ష్య ధోరణి కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతోందని విమర్శించారు. ఒడిశాలో నిర్వహించిన అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాల కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తమైందన్నారు. జేబీసీసీఐ12 కమిటీ ఏర్పాటు కోసం దేశవ్యాప్తంగా ద్వార సమావేశాలు, జీఎం కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. సింగరేణికి వివిధ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బొగ్గు బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయిల చెల్లింపుతో సంస్థ ఆర్థిక పరిస్థితి మెరుగుపడి కార్మికుల ఉద్యోగ భద్రతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఎంఎస్‌లో చేరిన సాకలి అశోక్‌కు నాయకులు కండువా కప్పి ఆహ్వానం పలికారు. సమావేశంలో క్రావుల మహేష్, సాయివేణి సతీష్, గంగిశెట్టి నరసింహులు, చెన్న సతీష్, పల్లె రవి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాలలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని కుమ్మరికుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్, ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ర్యాకం మహేష్, ఎపిసి చైర్ పర్సన్ ఆవుల జగన్, వార్డు సభ్యులు కొప్పుల శాంతమ్మ, విసారపు రాజు, వొరుగంటి దిలీప్ రావు, కొప్పుల శ్రీధర్, వడ్లూరి సంపత్, తమ్మడవేని రాధ, తీగల చందు, చీకట్ల అంజలి, బండారి వసంత, గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు మాధవి, రాంప్రసాద్, మల్లేశ్, సరిత, సదయ్య, రామస్వామి, రవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఆ తర్వాత పాఠశాలలో మెగా పిటిఎం నిర్వహించాము. పూర్వ విద్యార్థుల సక్సెస్ స్టోరీస్ చెప్పి అందరినీ మోటివేషన్ చేశారు. మిడ్ డే మీల్స్ కాంపిటీషన్ నిర్వహించి గెలిచిన వారికి సన్మానించడం జరిగింది. అత్యధిక హాజరు శాతం, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ లు ఇవ్వడం జరిగింది.

# మాజీ మంత్రి రాజేశం గౌడ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు రాజేశం గౌడ్ కీ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

# గోదావరిఖనిలో ఎల్లమ్మ-వెంకటేశం జ్ఞాపకార్థం ఉచిత మజ్జిగ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు చల్లని మజ్జిగ అందించేందుకు రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు మంచికట్ల ఎల్లమ్మవెంకటేశం గార్ల జ్ఞాపకార్థం ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ చేపట్టారు. మార్కండేయ శివాలయం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షుడు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెనిశెట్టి నటరాజశేఖర్, రామగుండం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తానిపర్తి గోపాల్ రావు, రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ నిట్టూరి జీవన్ బాబు, కొమురవెల్లి సుధాకర్, పోకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐలు), ఏటీసీలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్. మల్లికార్జున స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ఎస్‌సీ మెమో, బోనాఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్, టీసీ తదితర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 14052026 నుంచి ప్రారంభం కావాల్సిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ సాంకేతిక కారణాల వల్ల 25052026కు వాయిదా పడినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 25052026 నుంచి 08062026 వరకు వెబ్‌సైట్‌లో రూ.100 వెరిఫికేషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 01082026 నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయిన అభ్యర్థులు ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ సొంత సెల్‌ఫోన్ నంబర్ మరియు ఈమెయిల్ ఐడీలను మాత్రమే ఉపయోగించాలని, దరఖాస్తు సమయంలో ఉపయోగించిన ఫోన్ నంబర్, ఈమెయిల్ ఐడీలను ఐటీఐ కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని సూచించారు. మార్చిన పక్షంలో అడ్మిషన్ రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్‌లో ఎక్కువ సంఖ్యలో ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో కోరారు.

## అప్పన్నపేటలో బైపాస్ రోడ్డు పనుల వద్ద రైతుల ఆందోళన

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ముందస్తు సమాచారం లేకుండా బైపాస్ రోడ్డు పనులు చేపట్టడంపై పెద్దపల్లి మండలం అప్పన్నపేట రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాగా, రైతులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పరిహారం ఇప్పించిన తర్వాతే పనులు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో పైప్‌లైన్ పనుల వల్ల జరిగిన నష్టానికి నేటికీ పరిహారం అందలేదని, ఇప్పుడు మళ్లీ బైపాస్ రోడ్డు కోసం భూములు తీసుకుంటే తాము రోడ్డున పడతామని ఆవేదన చెందారు. తమకు రావాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలని, అప్పటి వరకు పనులు జరగనివ్వమని భీష్మించుకు కూర్చున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. న్యాయమైన పరిహారం అందే వరకు తమ పోరాటం ఆపబోమని హెచ్చరించారు.



# బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

చట్టం తన పని తాను చేసుకుంటుంది

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం ఆయన ఒ ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మరియు ఆయన కుమారుడు భగీరథ్ విషయంలో రెండు పార్టీలు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. కాంగ్రెస్ అంటేనే రెడ్ల పార్టని, బిఆర్ఎస్ దొరల పార్టని, కానీ బిజెపి మాత్రమే బిసి, బడుగు బలహీన, పీడిత వర్గాల పక్షాన నిలిచే పార్టని ఆయన స్పష్టం చేశారు. ఒక బిసి నాయకుడిగా ఎదిగి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ పై ఓర్వలేకనే ఈ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి ఎవరూ చుట్టం కాదని, తప్పు ఎవరు చేసినా తప్పేనని, తన కొడుకు దోషిగా తేలితే శిక్షకు అర్హుడని స్వయంగా బండి సంజయే భాహాటంగా ప్రకటించినా.. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు. గతంలో జరిగిన వాటికి చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు నోళ్లలో బెల్లం పెట్టుకున్నారా అని ప్రశ్నించారు.

## మాజీ మంత్రి రాయలసీమ గౌడ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ శాఖలో రాజేశం గౌడ్ కి విజయవంతంగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించబడింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు ప్రముఖులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ మాజీ జెడ్పీటీసీ తుల ఉమ , రాము అదనపు కమిషనర్ రామ్ ప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు రాజేశం గౌడ్ ని కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం అందించిన సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైందని, రాజేశం గారు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాజేశం గారు పూర్తి ఆరోగ్యంతో కోలుకొని మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలి" అని నాయకులు ఆకాంక్షి ంచారు.

# రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు అందించేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం 15052026 నుండి 15062026 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసుకుని రెడ్ క్రాస్ సేవలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నేడు సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు

### పాల్గొననున్న రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలో 2026 మే 16 వ తేదీ శనివారం రోజున సమాచార హక్కు చట్టం-2005పై అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ వేదికగా జరిగే ఈ సదస్సుకు రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డితో పాటు మరో ఇద్దరు సమాచార కమిషనర్లు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది.ఇందులో జిల్లా స్థాయి అధికారులు,ప్రజా సమాచార అధికారులు సహాయ ప్రజా సమాచార అధికారులు అప్పీలేట్ అధికారులు పాల్గొంటారు.సమాచార హక్కు చట్టం అమలు తీరు,ప్రజల హక్కులు దరఖాస్తుల స్వీకరణలో పాటించాల్సిన నిబంధనలు,నిర్ణీత కాలపరిమితిలోగా సమాధానాలు ఇవ్వడం అప్పీళ్ల పరిష్కారం వంటి కీలక అంశాలపై కమిషనర్లు అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ సమాచార హక్కు దరఖాస్తులు,వినతులు ఫిర్యాదులపై కమిషనర్లు నేరుగా విచారణ చేపట్టనున్నారు.చట్టంపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.సంబంధిత అధికారులందరూ ఈ సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## దుబాయి పోలీసుల అదుపులో జగిత్యాల జిల్లా గల్ఫ్ కార్మికుడు ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఏర్ పోర్ట్‌లో నిలిపివేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన కట్టు తిరుపతిని ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఏర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ అధికారులు ఖిఎగ్జిట్ క్లియరెన్స్ఖి నిరాకరించి పోలీసులకు అప్పగించిన సంఘటన ఎప్రిల్ 12న జరిగింది. జీవనోపాధి కోసం జనవరి 10న దుబాయికి చేరుకున్న తిరుపతికి యాజమాన్యం జీతం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడంతో... కంపెనీ నుండి వెళ్ళిపోయి ఇతర చోట్ల పని కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. కాగా యజమాని అతన్ని పరారైన కార్మికుడు (ఖల్లివెల్లి) గా ప్రభుత్వం వద్ద నమోదు చేసినట్లు సమాచారం. ఇతని స్వగ్రామం ఎండపెల్లి మండలం చర్లపల్లి, కాగా అత్తవారి ఊరు రాజారంలో నివసిస్తున్నాడు. తిరుపతికి, ప్రభుత్వం పక్షాన న్యాయవాదిని సమకూర్చి ఖిన్యాయ సహాయంఖి (లీగల్ ఎయిడ్,) అందించి, విడుదల చేయించి స్వదేశానికి తెప్పించాలని అతని భార్య రజిత శుక్రవారం (15.05.2026) హైదరాబాద్ బేగంపేట లోని స్టేట్ లెవల్ ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల పేరిట వినతిపత్రం సమర్పించారు. ఆయనపై ఏవో ఆరోపణలు మోపి శిక్ష విధించే అవకాశం ఉందనే భయం ఉంది. కాబట్టి, ఆయన నిర్బంధానికి గల ఖచ్చితమైన కారణం, ఏవైనా కేసులు, ఆరోపణలు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకొని చెప్పాలని ఆమె కోరారు. స్పందించిన ఖిసీఎం ప్రజావాణిఖి ఇంచార్జి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని జిఏడి ఎన్నారై విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ ప్రీతి సువర్చల తదితరులు పాల్గొన్నారు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గల్ఫ్ కార్మిక నాయకుడు అమరగొండ తిరుపతి కోరారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**

రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఎస్సై కుశకుమార్‌లు అన్నారు. శుక్రవారం చిన్నగూడూరు మండలంలోని ఉగ్గంపల్లి రైతువేధికలో వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించిన సమయంలో కచ్చితంగా రసీదు ఇవ్వాలన్నారు. వ్యాపారస్థులు కచ్చితంగా రికార్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. అనుమతి లేని హెచ్‌టి కాటన్ విత్తనాలు ఎవరు అమ్మకూడదని హెచ్చరించారు. ఈ సమావేశంలో విత్తన వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఖానాపురం, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని రాగంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్, పిఎసిఎస్ ఖానాపురం చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శుక్రవారం ప్రారంభించారు. సీఈవో అంజనేయులు, రైతులు, సంఘ సిబ్బంది, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## మంగేల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు

**బీర్ పూర్ ప్రభాత వార్త.**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేల గ్రామంలో గ్రామ సర్పంచ్ బనక సతీష్,ఉప సర్పంచ్ వీరేష్ అధ్యక్షతన, మండల వ్యవసాయ అధికారి ఏ.ఓ తిరుపతి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సులో పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ కే. భవ్య, ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకుని, సిఫార్సుల మేరకే సమతుల్య ఎరువులు వాడాలనీ ,భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట పంటలు, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు.పొలాల్లో తక్కువ యూరియా వాడకం, శాస్త్రీయ పద్ధతుల్లో కలుపు, పురుగు మరియు తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి. నానో యూరియా, నానో డీఏపీల వినియోగంపై అవగాహన పెంచుకోవాలి.వరి కోతల తర్వాత కల్లాలు/గడ్డిని తగులబెడితే వాయు కాలుష్యంతో పాటు నేలలోని మిత్ర పురుగులు నశిస్తాయి. కాబట్టి వాటిని భూమిలోనే కలియదున్నాలి.ప్రభుత్వం సన్న రకాలను ప్రోత్సహిస్తున్నందున, రైతులు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎమ్ 1638, జేజీఎల్ 1798, జై శ్రీరామ్, హెచ్ఎంటి సోనా వంటి సన్న రకాల వరి వంగడాలను సాగు చేయాలి. అలాగే యూరియా బుకింగ్ యాప్‌ను వినియోగించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏ.ఈ.ఓ అయ్యోరీ వినోద్, హెచ్ఈఓ రాజేష్, ఆయిల్ పామ్ ఇంచార్జ్ రాజేష్ మరియు వార్డు సభ్యులు మల్లేశం మల్లారెడ్డి , రాజేశ్వరి, రాజవ్వ గ్రామ రైతులు నారాయణ, లస్మయ్య, శంకర్, ఆకాష్, గణేష్, మీనయ్య గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల,మే15,ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నబంజరలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బానోత్ మోతిలాల్ సూచించారు. శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా సాయిరాం హాస్పిటల్స్ వారి సహకారంతో మాట్లాడి ప్రత్యేక చొరవతో ఉచిత కంటి పరీక్షలు వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాతిరాం, ఉప సర్పంచ్ కేలోతు భద్రు, వార్డు సభ్యులు నరేష్, బుజ్జి, రోగా, గ్రామ పెద్దలు పంచిరం హీరోలాల్, సురేష్, బిచ్చా, తరుణ, హరి, జగియా, రాందాస్ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండ

**మరిపెడ,మే15,ప్రభాతవార్త:**

మరిపెడ మండలంలోని మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు బుర్హాన్‌పురం గ్రామంలోని ఐకేపి సెంటర్‌లో కాంట అయిన మొక్కజొన్న బస్తాలను రైతులు తమ ట్రాక్టర్లలో లోడ్ చేసుకొని సుధాకర్ రెడ్డి పత్తిమిల్లుకు దిగుమతి చేయాలని సూచించారు. రైతులు ముందుగా ఐకేపి సెంటర్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని కాంట అయిన బస్తాలను ట్రాక్టర్లలో వేయించుకొని మిల్లులో దిగుమతి చెయవచ్చున్నారు. అదేవిధంగా ప్రతి మొక్కజొన్న బస్తా దిగుమతికి ప్రభుత్వం రూ.8చొప్పున రవాణా చార్జీలు అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం, మే 15, ప్రభాత వార్త**

ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు. గణపురం మండల కేంద్రానికి చెందిన పెద్దపల్లి రమాదేవి విరాట్ చారి దంపతులు. తమ 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోలు

### రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

### లారీలు వ్యాన్లు ట్రాక్టర్లలో తరలింపుకు అనుమతి

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా కొనసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వరి ధాన్యం దిగుమతి ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎన్ని లారీలు వచ్చాయి? ఎన్ని అన్లోడింగ్ చేశారు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని వారు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు ఈసారి ధాన్యం తరలింపులో లారీలు, వ్యాన్లు, ట్రాక్టర్లు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. దాన్యం దిగుమతి కోసం సిరిసిల్ల అపెరల్ పార్క్ లోని షెడ్ లలో వాడుకునేందుకు ప్రభ్నుత్వ అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. ఇక్కడ హమాలీలు వెంటవెంటనే ధాన్యం దిగుమతి చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భోజన, వసతి, వైద్య సదుపాయం కల్పిస్తున్నారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వస్తే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. గతంలో కంటే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు అందరి సహకారంతో దాన్యం కొనుగోలు ప్రక్రియ సాగుతుందని పేర్కొన్నారు.

## బడిబాటలో భాగంగా లైబ్రరీ డే వేడుకలు

**చిన్నగూడూరు,మే15,ప్రభాతవార్త:**

మండలంలోని జయ్యారం పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లైబ్రరీడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడం, జ్ఞానాన్ని విస్తరించడం, మంచి అలవాట్లను అలవర్చుకోవడం లక్ష్యంగా పెటుకున్నారన్నారు. పుస్తకం మనకు మంచి మిత్రుడు అనే సందేశంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థి పుస్తక పఠనానికి కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.

## టీబీ ముక్త్‌భారత్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**బయ్యారం,మే15,ప్రభాతవార్త:**

టీబీ ముక్త్‌భారత్ అభియాన్ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాది బారిన పడకుండా జాగ్రత్త పడాలని బయ్యారం పిహెచ్‌సి వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. బయ్యారం గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్యసిబ్బంది టీబీ ముక్త్‌భారత్ అభియాన్ వైద్య శిభిరాన్ని సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టీబీ వ్యాది పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. వైద్య శిభిరాన్ని ఉద్దేశించి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతుబాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలుంటే టీబీ వ్యాదిగా గుర్తించాలన్నారు. వైద్య శిభిరంలో ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, కాంగ్రెస్ నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

**ఖానాపురం, మే 15, ప్రభాతవార్త**

ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మేనేజింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్నల కొనుగోలు త్వరగా కొనుగోలు చేసే విధంగా సిబ్బందికి పలు సూచన చేశారు.ఈకార్యక్రమంలో ఆంజనేయులు, సీఈఓ డైరెక్టర్స్ దేవినేని వేణు కృష్ణ, వేములపల్లి సునీత, ఆబోతు అశోక్, బత్తిని భాగ్యమ్మ, మేకల కుమారస్వామి, బుద్దె తిరుపతి, సొంటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లైబ్రరీ డే ఉత్సవాలు

రామగిరి ప్రభాతవార్త



ఇంటర్ విద్య ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాశిమల్ల సుధాకర్ మాట్లాడుతూ కళాశాల లైబ్రరీలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, సూచిక గ్రంథాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. పుస్తకాలు విజ్ఞానానికి ద్వారాలని, లైబ్రరీ విద్యార్థుల మేధో వికాసానికి కేంద్రబిందువుగా నిలుస్తుందని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాఘవపూర్ సర్పంచ్ టి. చామంతి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనానికి ఉన్న ప్రాముఖ్యత తగ్గలేదని తెలిపారు. మంచి పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, విద్యార్థులుపాఠ్యపుస్తకాలతో పాటు జీవిత చరిత్రలు, విజ్ఞాన సర్వస్వాలు, పోటీ పరీక్షల పుస్తకాలు కూడా చదవాలనిసూచించారు. విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు డి. యాదగిరి మాట్లాడుతూ లైబ్రరీ ఒక జ్ఞాన నిలయమని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా ఆలోచనా శక్తి, భాషా పటిమ, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల చైర్‌పర్సన్ నంది శిరీష కార్యక్రమానికి హాజరై కళాశాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్యా వాతావరణం కల్పన, మరియు కళాశాల పురోగతికి అవసరమైన అన్ని విధాల సహాయం చేయడానికి కట్టుబడి ఉన్నామని ఆమె పేర్కొన్నారు. కళాశాల మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల లైబ్రేరియన్ కె. నగేష్ మాట్లాడుతూ కళాశాల లైబ్రరీలో ఇంటర్ పాఠ్యపుస్తకాలతో పాటు , ఇప్సెట్ నీట్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు లైబ్రరీని ఎక్కువగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ జాలిగాం రమేష్, బి వంశీ, వసీం, సంజీవ్, బాబురావు, మధుసూదన్, చిరంజీవి, శశికళ, కృష్ణ మోహన్ రావు, వినోద, లక్ష్మి ్మ, లత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఓబీ మట్టి అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రభాతవార్త :

సింగరేణి బొగ్గు గనుల నుంచి వెలికితీసిన ఓబీ (ఓవర్‌బర్డెన్) మట్టి అక్రమ విక్రయాల వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త పుట్ట ముఖేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. సింగరేణి బొగ్గు గనుల నుంచి వెలికితీసిన ఓబీ మట్టిని నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తూ సాగిస్తున్న అవినీతి వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించిందని పేర్కొన్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే ఈ అంశంపై తాను దాఖలు చేసిన రిట్ పిటిషన్ నంబర్ 14035/2026ను విచారించిన ధర్మాసనం, సింగరేణి సంస్థతో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బొగ్గు తవ్వకాల కోసం కేటాయించిన ఓబీ నిల్వల నుంచి మట్టిని మైనింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నేషనల్ హైవే, కారిడార్, పీడీఆర్ వంటి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు విక్రయిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో న్యాయపోరాటానికి దిగాల్సి వచ్చిందన్నారు. ఓబీ మట్టి అక్రమాలపై నాలుగు వారాల్లో సమగ్ర విచారణ చేపట్టాలి. సింగరేణి సంస్థ, జిల్లా కలెక్టర్లు పూర్తి నివేదిక సమర్పించాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా మట్టి తవ్విన ప్రాంతాల్లో తిరిగి మట్టిని నింపాలి. ప్రైవేట్ సంస్థలకు మట్టి విక్రయాల వల్ల కలిగే పర్యావరణ నష్టాన్ని అరికట్టాలి. కోర్టు ఆదేశాలున్నప్పటికీ అధికారులు విచారణలో జాప్యం చేస్తున్నారని పుట్ట ముఖేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# సాగులో ఉన్న రైతులకు అన్యాయం జరగదు

సర్వేకు సహకరించండి

ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి

ఇన్నేళ్లుగా కాస్తులో ఉన్న మా భూములు లాక్కోవద్దు

రైతుల ఆందోళన



**ముత్తారం, ప్రభాతవార్త:** రైతుల పట్టా భూములను లాక్కోబోమని, అందరూ సర్వేకు సహకరించాలని ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి కోరారు. శుక్రవారం ముత్తారం మండలంలోని దరియాపూర్ గ్రామపంచాయతీ శివారు పరిధిలో గల 144, 245 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు భూ సర్వే చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక రైతులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుని అధికారుల సర్వేను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ తాము గత 40 ఏళ్లుగా ఈ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, 144, 145 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూమి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇన్నేళ్లుగా కాస్తులో ఉన్న తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిపై సమగ్ర సర్వే జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారి రైతులతో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే ఈ సర్వే నిర్వహిస్తున్నామని, రైతులకు ఏవైనా సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే నేరుగా తహసీల్దార్‌ను సంప్రదించాలని చెప్పారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి వివరణ ఇస్తూ ప్రభుత్వ భూమి ఎంత ఉందో గుర్తించేందుకే ప్రాథమికంగా సర్వే చేపట్టామని, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు.

# పుస్తకాలకు మించిన నేస్తాలు లేరు

మంథని ప్రభాతవార్త :



మనిషికి పుస్తకాలను మించిన స్నేహితులు లేరని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం జరిగిన లైబ్రరీ డే లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ జ్ఞానాన్ని అందించేది పుస్తకాలే అన్నారు. నేటి కాలంలో డిజిటల్ మాయలో పడి పుస్తకాలకు అందరూ దూరం అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రోజు ఒక గంట సేపు ఏదైనా ఒక పుస్తకం చదివేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు పెంటరీ రాజు, మారూపాక నిహారిక, జంబోజు సమ్మయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా హక్కుల సాధన పై విద్యార్థులకు అవగాహన

కోఆర్డినేటర్ దయ అరుణ.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినిలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు శుక్రవారం స్థానిక పాఠశాలలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం కోఆర్డినేటర్ దయా ఆరుణ ఆధ్వర్యంలో మహిళల హక్కుల గురించి ఉన్నత విద్య అభివృద్ధి కోసం 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా విద్యార్థిలకు సమ్మర్ క్యాంపు తరగతులలో పలు అంశాలను వివరించారు. ముఖ్యంగా ఆడపిల్లలు విద్యా ప్రాముఖ్యతపై దృష్టి సాధించాలని రక్షించండి చదివించండి అనే నినాదంతో బాలికల హక్కుల సాధనకై ప్రభుత్వం రూపొందించిన మహిళా రక్షణ వాటిపై దృష్టి సాధించాలని ఆరోగ్య పరిరక్షణ హెచ్పివి వ్యాక్సిన్ పై, పలు టోల్ ఫ్రీ నంబర్ల గూర్చి అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించుకోవాలని ఆమె వారికి ఉద్బోధించారు. బాలికలు ముఖ్యంగా చదువుపై ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగితే అన్ని విధాల ప్రాముఖ్యతలు తెలుసుకుంటామని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక కేజీబీవీ ప్రత్యేక అధికారిని జ్యోతితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని రాష్ట్ర నాయకులు మంథని విజయకుమార్ అని అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో తెలంగాణ ఉద్యమకారులు అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ను అరెస్టు చేయడం సమంజసం కాదని వాపోయారు. ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పిన వారు అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. కొత్త సంఘాల ముట్టడి పిలుపుకు అసలైన ఉద్యమకారులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. చీమ శ్రీనివాస్ స్థాపించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కు మిగతా ఉద్యమ సంఘాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు వేల్పుల గట్టయ్య, జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ గౌడ్, కుంట బద్రి, డివిజన్ నాయకులు గోగుల రాజిరెడ్డి, మండల నాయకులు జాడి జంపన్న, బండారి సుధాకర్, బుచ్చన్న, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

# త్వరలో మరో ఓపెన్ జిమ్ ప్రారంభం

ఓపెన్ జిమ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని పురపాలక ప్రజల ఆరోగ్యమే ప్రధానమని త్వరలో మరో ఓపెన్ జిమ్ ప్రారంభిస్తామని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని జూనియర్ కళాశాల మైదానంలో ఓపెన్ జిమ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని నూతన ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆయన తెలిపారు. దైనందిన జీవితంలో రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని ఆయన సూచించారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరుగుతుందని. పురపాలక ప్రజలు ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మంథని మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, తగరం రాజు, గంధం ఆంజనేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కొమురవెల్లి విజయ్ కుమార్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామ్మూర్తి, కనుకుంట్ల స్వామి, సిలివేరి రవీందర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రావికంటి శ్రీనివాస్, వేల్పుల పోచం, తదితరులు పాల్గొన్నారు .